18వ వసంతంలోకి
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
చిత్తూరు | తిరుపతి
గురువారం | 24 అక్టోబర్ 2024 | పేజీలు 11

## కపిలేశ్వరాలయంలో భక్తులకు మరింత మెరుగైన సౌకర్యాలు కల్పించాలి

### టీటీడీ ఈఓ జే.శ్యామలరావు

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** కపిలేశ్వర స్వామివారి ఆలయానికి రానున్న కార్తీక మాసంలో విశేష సంఖ్యలో విచ్చేసే భక్తులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని టీటీడీ ఈఓ జే.శ్యామలరావు సంబంధిత అధికారులను ఆదేశించారు. టీటీడీ ఈఓ బుధవారం సాయంత్రం కపిలేశ్వర స్వామివారి ఆలయాన్ని సందర్శించారు. ఈఓ ఆలయం ముందున్న ఆంజనేయస్వామివారి ఆలయం, కళ్యాణకట్ట, తిరుమల శ్రీవారి లడ్డు ప్రసాదాల విక్రయ




శాల, లక్ష్మీనరసింహ స్వామి ఆలయం, పుష్కరిణి, క్యూ లైన్లను పరిశీలించి, కామాక్షి సమేత కపిలేశ్వర స్వామి వారిని దర్శించుకుని, పూజలు నిర్వహించారు. అనంతరం టీటీడీ పంచగవ్య ఉత్పత్తులు, అగర బత్తుల విక్రయ కేంద్రాన్ని పరిశీలించారు. ఆలయంలో పారిశుద్ధ్యం, క్యూ లైన్ల నిర్వహణపై పలు సూచనలు చేశారు. ఆలయంలో టీటీడీ అందిస్తున్న సౌకర్యాలను గురించి భక్తులను అడిగి తెలుసుకున్నారు. భక్తులు టిటిడి అందిస్తున్న సౌకర్యాలపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ ఈఓ దేవేంద్రబాబు, డిఎఫ్ఓ శ్రీనివాసులు పాల్గొన్నారు.

## నాయుడుపేటలో మెడికల్ మాఫియా..!



- ప్రిస్క్రిప్షన్ లేకుండానే అమ్మకాలు... అడ్డగోలుగా ఔషధ వ్యాపారం
- ఫిజీషియన్ శాంపిల్లు, కాలం చెల్లిన మందుల విక్రయాలు
- షాపుల్లో బినామీల దందా.. కానరాని ఫార్మసిస్టు
- రోగుల ప్రాణాలతో చెలగాటం... పట్టించుకోని జిల్లా అధికారులు



**నాయుడుపేట, మేజర్‌న్యూస్:**

మెడికల్ షాపు చిన్నదైనా పెద్దదైనా అందులో ఫార్మాసిస్ట్ ఉండాలి. మందులు ఎలా వేసుకోవాలో రోగికి విడమర్చి చెప్పాలి. డాక్టర్ ప్రిస్క్రిప్షన్ ఉంటేనే మందులు ఇవ్వాలి. రోగి శారీరక, మానసిక పరిస్థితిని బట్టే అవసరమైన మందులు ఇవ్వాలి. ఇలా మెడికల్ షాపుల నిర్వాహకులు నిబంధలను పాటించాలి. కానీ నాయుడుపేట పట్టణంలో మందులదుకాణాల వ్యాపారం కిరాణ షాపుల్లా మారింది. డాక్టర్ రాసిచ్చే చిట్టీతో సంబంధం లేకుండా ఎవరడిగినా మందులు ఇచ్చేస్తున్నారు. డి-ఫార్మసీ/ఎం-ఫార్మసీ సర్టిఫికెట్ ఉంటే చాలు. మెడికల్ షాపు పెట్టి ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. డ్రగ్ కంట్రోల్ అధికారులు పట్టించుకోకపోవడం వల్లే దుకాణదారులు నిబంధనలు పాటించడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. మెడికల్ షాప్ నిర్వహణ మందుల విక్రయాలు ఆషామాషీ వ్యవహారం కాదు అద్దె ఫార్మసీ సర్టిఫికెట్‌తో నిర్వాహకునికి సంబంధించిన వారందరూ ఫార్మసిస్టులే అనుకుంటూ ప్రజలకు మందులు విక్రయిస్తున్నారు. మెడికల్ షాప్ నిర్వహణకుసంబంధించి కనీస నిబంధనలు కూడా లేకుండా నాయుడుపేట పట్టణంలో మెడికల్ మాఫియా రెచ్చిపోవడం జరుగుతుంది. నేడు ప్రజలు సత్వర ఆరోగ్య సమస్యల పరిష్కారం కొరకు మందుల దుకాణాలను నమ్ముకుని ఉండడం వాటిని ఆసరాగా చేసుకున్న మెడికల్ మాఫియా నిర్వాహకులు ఫార్మసీ కెమిస్ట్ అండ్ రిజిస్ట్ అనే పదాన్ని అద్దె సర్టిఫికెట్‌తో నిర్వాహకుల కుటుంబ

మిగతా 2లో

### ప్రజా సమస్యల పరిష్కార వేదికలో

## రీ ఓపెన్‌కు తావు లేకుండా పరిష్కారం చూపండి

### జిల్లా కలెక్టర్ సునీత్ కుమార్

**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** ప్రజా సమస్యల పరిష్కార వేదికలో రీ ఓపెన్‌కు తావు లేకుండా పరిష్కారం చూపాలని, జిల్లాలో 2024 జూన్ 15 నుండి ఇప్పటి వరకు 8,996 ఫిర్యాదులు నమోదు కాగా 6,399 ఫిర్యాదులు నిర్ణీత సమయంలో పరిష్కరించడం జరిగిందని, సమస్యల పరిష్కారంలో భాగంగా అర్జీదారునికి అర్థవంతమైన ఎండార్స్మెంట్‌ఇస్తూ సమస్యను పూర్తి స్థాయిలో పరిష్కరించే అంశంపై అధికారులు అందరూ దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ వివిధ శాఖల జిల్లా అధికారులు,తహశీల్దార్లు, ఎంపీడీఓలు, మున్సిపల్ కమిషనర్లను ఆదేశించారు. బుధవారం జిల్లా సచివాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అందే సమస్యల పరిష్కారానికి తీసుకుంటున్నచర్యలు, సిఎంఓ గ్రీవెన్సెస్, రీఓపెన్ కేసులకు సంబం ధించిన అర్జీల సంబంధిత అంశాలపై జిల్లా కలెక్టర్ సమీక్షించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతగా ప్రజా సమస్యల పరిష్కార వేదికను ప్రజల సమస్యల పరిష్కార నిమిత్తం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ అంశానికి అధిక ప్రాధాన్యతనిస్తూ సమస్యల పరిష్కారంలో అర్జీదారునికి అర్థవంతమైన నాణ్యమైన ఎండార్స్మెంట్‌ను ఇస్తూ పరిష్కారం చూపాలని అధికారులందరూ మరింత బాధ్యతాయుతంగా పనిచేయాలన్నారు. జిల్లాలో 2024 జూన్ 15 నుండి ఇప్పటి వరకు 8,996 ఫిర్యాదులు నమోదు కాగా 6,399 నిర్ణీత సమయంలో పరిష్కరించడం జరిగిందని, రీ ఓపెన్ కేసులలో 118 పెండింగ్‌లో ఉన్నాయని దీన్ని త్వరితగతిన పరిష్కరించాలని, మిగిలిన అర్జీలు పరిష్కారా నికి వివిధ దశలలో కలవన్నారు. అర్జీదారునికి సంతృప్తికరమైన సమాధానం ఇస్తూ రీ ఓపెన్‌కు అవకాశం లేకుండా పరిష్కారం చూపే విషయంపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. ప్రతి గ్రీవెన్స్‌ను



మిగతా 2లో

## మండలంలో మూసివేత దిశగా పలు పాఠశాలలు




ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేయండి, ప్రభుత్వ పాఠశాలల్లో హాజరు శాతం పెంచండి అంటూ ప్రభుత్వం పలు సూచనలు చేసినా పెద్దపంజాణి మండలంలో మండల విద్యాశాఖ అధికారులు వ్యవహరిస్తున్న తీరు పలు విమర్శలకు దారితీస్తోంది.

## అనుమానస్పద స్థితిలో వ్యక్తి మృతి

- రాజకీయ కక్షతోనే హత్య చేసారంటూ మృతుని కుటుంబీకులు ఆరోపణ
- న్యాయంచేయాలంటూ మృతదేహంతో జాతీయ రహదారిపై నిరసన
- రంగంలోకి దిగిన డిఎస్పీచెంచుబాబుతో సర్దుమనిగిన ఉద్రిక్తత
- అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసిన పోలీసులు



**పెళ్లకూరు, మేజర్‌న్యూస్:** అనుమానస్పద స్థితిలో ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన మండలంలోని చిల్లకూరు పంచాయతీ వడ్డిపాలెం గ్రామంలోని స్వర్ణముఖి నది వద్ద చోటుచేసుకుంది. స్థానికుల వివరాలు మేరకు మండలంలోని చిల్లకూరు పంచాయతీ వడ్డిపాలెం గ్రామానికి చెందిన బండిచెంచయ్య అలియాస్ పోతురాజు(55)కాలకృత్యాలు తీర్చుకుందామని ఇంటి నుండి వెళ్లారు. వెళ్లిన వ్యక్తి తిరిగి ఇంటికి రాకపోవ డంతో మృతుని కుటుంబ సభ్యులు అతని కోసం గాలించడం ప్రారంభించారు. ఇంతలోనే స్వర్ణముఖి నది ఏరు వద్ద ఒక వ్యక్తి మృతి చెందారని అక్కడ పశువుల కాపరులు స్థానికులకు పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న నాయుడుపేట రూరల్ సీఐ సంఘమేశ్వరరావు, ఎస్సై కె.నాగరాజు, చిల్లకూరుకి చెందిన మాజీ ఎన్‌డిసీసీబి చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణ రెడ్డి, సర్పంచ్ పగడాల హరిబాబురెడ్డి హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించారు. మృతదేహంపై కాలిన గాయాలు ఉండడంతో తీవ్ర కలకలం రేపింది. గత మూడు రోజుల నుండి చిల్లకూరు పంచాయతీలలో తెలుగుదేశం పార్టీ, వైసీపీ వర్గాల మధ్య జరుతున్న వివాదాలకు టీడీపీ వర్గీయులు హత్య చేసి ఉంటారని మృతుని కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. మృతుని కుటుంబ సభ్యులకు న్యాయం చేయాలని మృత దేహంతో నాయుడుపేట-పూతలపట్టు 71వ జాతీయ రహదారిపై సూళ్లూరుపేట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య, మాజీ ఉమ్మడి నెల్లూరు జిల్లా కేంద్ర సహకార బ్యాంకు చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణ రెడ్డి నిరసన వ్యక్తం చేశారు. దీంతో జాతీయ రహదారిపై కొద్ది సేపు ఉద్రిక్తత వాతావరణం చోటుచేసుకుంది. వెంటనే రంగ ప్రవేశం చేసిన నాయుడుపేట డిఎస్పీ చెంబాబు తనదైన శైలిలో ఉద్రిక్తత వాతవరణాన్ని చెదరకొట్టి మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నాయుడుపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.దీంతో పోలీసులు అనుమానస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు. మృతునికి ఇద్దరు పిల్లలు ఉన్నారు.



## ప్రజాసమస్యల పరిష్కార వేదికలో రీ ఓపెన్‌కు తావు లేకుండా పరిష్కారం చూపండి

(మొదటిపేజీ తరువాయి)

ఆడిట్ చేయడం జరుగుతుందనన్నారు. ముఖ్యమంత్రి కార్యాలయం నుండి సీఎం పోర్టల్ నుంచి హెచ్ఆర్‌డి నుండి ఇతర మంత్రుల పేషీ నుండి అందే అర్జీలను కూడా త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. అర్జీలలో రెవిన్యూ సమస్యలు ఎక్కువగా ఉంటున్నాయని, సర్వే నిమిత్తం వచ్చే అర్జీల పరిష్కారానికి తహసిల్దార్‌లు సంబంధిత సర్వేయర్లతో సమీక్ష నిర్వహించి నిర్ణీత గడువు లోపల సర్వే నిర్వహించి సమస్య పరిష్క రించేలా చొరవ చూపాలన్నారు. సమస్య పరిష్కారం నిమిత్తం అర్జీదారునితో స్వయంగా మాట్లాడడం క్షేత్ర స్థాయిలో పర్యటించి సమస్యను అర్థం చేసుకొని పరిష్కరించే దిశగా అధికారులు పనిచేయాలన్నారు. జిల్లా అధికారులు, తహసిల్దార్‌లు, ఎంపీడీఓలు ఈ అంశానికి ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చి బాధ్యతాయుతంగా పని చేయాలన్నారు. ఫ్రీ హోల్డ్ భూములకు సంబంధించిన సర్వే ప్రక్రియను ఈ నెల 30వ తేదీలోపు పూర్తిచేసేలా ఆర్డీఓలు తహసీల్దార్లతో సమన్వయం చేసుకోవాలని ఆదేశించారు. జిల్లాలో ఇంకనూ ఆధార్ కార్డులేని గిరిజనులకు ఆధార్ కార్డు మంజూరు చేసే విషయంలో తహసీల్దార్, ఎంపీడీఓలు కలిసి పనిచేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో డిఆర్ఓ బి.పుల్లయ్య, జెడ్పిసిఈఓ రవికుమార్ నాయుడు, డ్వామా పిడి రవికుమార్, హౌసింగ్ పిడి పద్మనాభం, సిపిఓ సాంబశివా రెడ్డి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి మురళీ కృష్ణ, సాంఘిక సంక్షేమ శాఖ అధికారి రాజ్యలక్ష్మి, మెప్మా పీడీ రాధమ్మ ఇతర సంబంధిత శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## విశాఖలో సీజీహెచ్ఎస్ ప్రాంతీయ కార్యాలయం

### తిరుపతి ఎంపీ డా.గురుమూర్తి వినతికి స్పందన

**తిరుపతి రెవెన్యూ, మేజర్‌న్యూస్:** కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల సౌకర్యార్థం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని సిజిహెచ్ఎస్ వెల్‌నెస్ సెంటర్ల పర్యవేక్షణకు కోసం ప్రత్యేక అడిషనల్ డైరెక్టర్‌ని నియమించమని కోరుతూ తిరుపతి ఎంపీ డా.మద్దిల గురుమూర్తి ఆగస్టు నెలలో కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ అడిషనల్ సెక్రెటరీ రోలో సింగ్‌ని కలిశారు. ఆ సందర్భంలో రాష్ట్రాల పునర్విభజన తరువాత కూడా ఆంధ్రప్రదేశ్‌లోని సిజిహెచ్ఎస్ వెల్‌నెస్ సెంటర్లను తెలంగాణ రాష్ట్రంలోని హైదరాబాద్ సిజిహెచ్ఎస్ అడిషనల్ డైరెక్టర్ నియంత్రణలో ఉన్నాయని ఆమె దృష్టికి తీసుకెళ్లారు.



శస్త్ర చికిత్సలు, ప్రత్యేక చికిత్స, బిల్లుల రీయింబర్స్మెంట్, మందుల జారీకి సంబంధించిన అన్ని అనుమతులు హైదరాబాద్ సిజిహెచ్ఎస్ పరిధిలోని అంశాలు కావడం ఆంధ్రప్రదేశ్ వెల్‌నెస్ సెంటర్లు హైదరాబాద్‌కి దూరంగా ఉండటంతో పలురకాల అనుమతులు, మందులు మొదలైన వాటిని పొందడంలో జాప్యానికి కారణమవుతోందని వివరించారు. అలాగే తిరుపతిలోని సిజిహెచ్ఎస్ వెల్‌నెస్ ఏర్పాటు ప్రక్రియని వేగవంతం చేస్తూ సిజిహెచ్ఎస్ ప్రాంతీయ కార్యాలయాన్ని తిరుపతి కేంద్రంగా ఏర్పాటు చేయాలని కోరారు.

## ఆసుపత్రికి వచ్చే పేదలకు మెరుగైన వైద్యం అందించాలి

### జిల్లా కలెక్టర్ ఎస్ వెంకటేశ్వర్

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** వైద్యులు ఆసుపత్రికి వచ్చే పేదలకు మెరుగైన వైద్యం బాధ్యతగా అందించాలనీ, డక్కిలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యుల పనితీరు మెరుగుపడాలని కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్ హెచ్చరించారు. బుధవారం మధ్యాహ్నం డక్కిలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ను జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేసారు. ముందుగా హాజరు పట్టికను పరిశీలించి సిబ్బంది 14మంది ఉండాల్సి ఉండగా వైద్యాధికారిణి సెలవులో ఉన్న అంశంపై ఆరా తీశారు. పిహెచ్సి వైద్యాధికారి కలెక్టర్‌కు వివరిస్తూ సరాసరి 100మంది రోగుల ఓపి ఉంటుందని తెలపగా వివరాలను పరిశీలించారు. అనంతరం ఈ- ఔషధీ ఫార్మసీని పరిశీలించి అందుబాటులో ఉన్న మందుల ఎక్స్పైరీ వివరాలను, స్టాక్ వివరాలను కంప్యూటర్ నందు వివరాలను పరిశీలించారు. అలాగే రక్త పరీక్షల లేబరేటరీను పరిశీలించి తగిన రీ-ఏజెంట్లు ఉన్నాయా అని టెస్టింగ్ పరికరాలు సక్రమంగా పనిచేస్తున్నాయని ఆరా తీసి బీపీ మీటర్ పనితీరును ప్రత్యక్షంగా పరిశీలించారు. అలాగే పిహెచ్సిలో పనిచేస్తున్న సిబ్బంది వివరాలను నోటీస్ బోర్డ్‌పై ప్రదర్శించాలని అధికారులకు సూచించారు. డెలివరీ వార్డును కలెక్టర్ పరిశీలించి అపరిశుభ్రంగా ఉండడాన్ని గమనించి డాక్టర్ మరియు హెల్త్ సూపర్వైజర్‌ను హెచ్చరిస్తూ పనితీరు మెరుగుపడాలని ఆస్పత్రులలో గర్భిణీల డెలివరీలు జరిగేలా చర్యలు తీసుకోవాలని, పది రోజులలో ప్రసవం అయ్యే గర్భిణీల వివరాలు రికార్డును పరిశీలించారు. పిహెచ్సి పరిధిలోని గర్భిణీల ప్రసవాలు ప్రైవేటు ఆసుపత్రులలో కాకుండా పిహెచ్సిలో ప్రసవాలు జరిగే విధంగా ఆసుపత్రిలో ఉన్న మెరుగైన సదుపాయాలను వినియోగించుకుని, శుచి శుభ్రత కొనసాగించి, నాణ్యమైన సేవలు పేదలకు అందించాలని సూచించారు. ప్రభుత్వం ఎంతో ఖర్చు వైద్యంపై పెడుతోందని మంచి సదుపాయాలు కల్పిస్తోందని, పేద రోగులకు అండగా నాణ్యమైన వైద్య సేవలు బాధ్యతగా అందించాలని సూచించారు. సంక్రాంతి నాటికి సదరు పిహెచ్సిలో 10 డెలివరీలు సక్రమంగా జరిగేలా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పీహెచ్సీ డాక్టర్ శ్రీహరి ఆస్పత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## నాయుడుపేటలో మెడికల్ మాఫియా...!

(మొదటిపేజీ తరువాయి)

సభ్యులతో పాటు మిత్రులు కూడా ఫార్మసిస్టుగా మారి మందులను విక్రయించడం జరుగుతుంది. ఇలా మందులు విక్రయించడం అమాయక రోగుల ప్రాణాలకు సంబంధించి కేవలం మందులపై ఉన్న ఎంఆర్పి ధర కి ప్రాధాన్యమిస్తూ కంపెనీ బ్రాండెడ్ మందులకు బదులు జనరిక్ మందులను విక్రయిస్తూ పేద రోగుల నుండి కాసులు దండుకోవడం జరుగుతుంది. దీనికి సంబంధించి నాయుడుపేటలో చరిత్రలోనే జిల్లా డ్రగ్ అధికారి మందుల దుకాణాల తనిఖీలు చర్యలు చేపట్టిన దాఖలాలు మాత్రం లేవు.

**నాయుడుపేటలో మెడికల్ మాఫియాజోరు...** మెడికల్ షాప్ మందుల దుకాణం నేడు ప్రజాజీవనంలో ఒక ప్రముఖ పాత్రను పోషిస్తుంది అనేక దీర్ఘకాలిక వ్యాధులకు సంబంధించిన మందుల అవసరాలకు పేద, ధనిక అనే తేడా లేకుండా ప్రజలందరూ మెడికల్ షాప్ లో విక్రయించే మందులపై ఆధారపడి ఉండడం జరుగుతుంది. నాయుడుపేట పట్టణంలో మందుల విక్రయాలకు సంబంధించి ప్రధానం గా మెడికల్ మాఫియాగా ఏర్పడి నిబంధనలకు తూట్లు పొడుస్తూ ఫార్మసీ అనుమతులు లేకుండా కేవలం బీఫార్మసీ సర్టిఫికెట్ లను అద్దెకు తీసుకొని నామమాత్ర మెడికల్ పరిజ్ఞానం ఉన్న లేకున్నా సులువుగా డబ్బు సంపాదించాలని ఆశతో ప్రజల ఆరోగ్యాలను కూడా చూడకుండా విచ్చలవిడిగా మెడికల్ షాపులు ఏర్పాటు చేసి మందులను విక్రయిస్తున్నారు. కేవలం ఒకరు ఇద్దరు బీఫార్మసీ అర్హత ఉండి మెడికల్ షాపులు నిర్వహిస్తున్న క్రమంలో ఒకే లైసెన్స్ పై వారు కూడా అనేక మందుల దుకాణాలను ఏర్పాటు చేసుకుని మందులను విక్రయించడం జరుగుతుంది.

**లైసెన్స్ ఒకరిది.. నిర్వహణ మరొకరిది...** నాయుడుపేట పట్టణంలో మందుల షాపులు బినామీ వ్యక్తులే నిర్వహిస్తున్నారు. ప్రొఫెషనల్ ఫార్మసిస్టు ఆధ్వర్యంలో అవగాహన ఉన్న సిబ్బందితో మాత్రమే దుకాణాలను నిర్వహించాలి. చాలా మంది తక్కువ వేతనంతో యువకులకు పనిలో పెట్టుకుంటున్నారు. మెడికల్‌పై పరిజ్ఞానం లేని వ్యక్తులు షాపులను నడుపుతూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. డ్రగ్ కంట్రోల్ అధికారులు, ఏడీలు మెడికల్ షాపుల నిర్వాహకులతో ఒప్పందాలు చేసుకొని నిబంధనలకు పాతరేస్తున్నారు పట్టణ ప్రజలు ఆరోపిస్తున్నారు. డ్రగ్ ఇన్‌స్పెక్టర్లతో ఒప్పందాలు చేసుకొని మందుల దుకాణాలు నిర్వహిస్తున్నారు అని ఆరోపణలు ఉన్నాయి.

**మామూళ్ల మత్తులో...** డ్రగ్స్ అండ్ కాస్మొటిక్స్ యాక్ట్ ప్రకారం ప్రతీ మెడికల్ షాపులో రిజిష్టర్డ్ ఫార్మసిస్టు ఉండాలి. బి-ఫార్మసీ, ఎం-ఫార్మసీ ఇలా ఏదో ఒక ఫార్మసీ కోర్సు చేసిన వారు మాత్రమే మెడికల్ షాపు నిర్వహించాలి. మెడికల్ షాపులకు అనుమతిచ్చే సమయంలో ఔషధ నియంత్రణ శాఖ అధికారులు ఫార్మాసిస్టు ఉన్నదీ లేనిదీ తనిఖీ చేయాలి. ఏరియా ఇన్‌స్పెక్టర్లు ఈ బాధ్యత నిర్వర్తించాలి. కానీ కొందరు ఏరియా ఇన్‌స్పెక్టర్లు మామూళ్ల మత్తులో చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారు అని పట్టణ ప్రజల ఆరోపిస్తున్నారు.

**పర్సంటేజీలు మాట్లాడుకొని...** జనరిక్, నాన్ జనరిక్ అనే తేడా లేకుండా షాపుల నిర్వాహకులు ఔషధ కంపెనీలతో పర్సంటేజీలు మాట్లాడుకొని వైద్యులతో కుమ్మక్కై ప్రజలను నిలువుదోపిడీ చేస్తున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. ఇప్పటికైనా డ్రగ్ కంట్రోల్ అధికారులు స్పందించి నిబంధనలు పాటించని మెడికల్ షాపులు, కెమిస్ట్ డ్రగిస్ట్ ఏజెన్సీలపై దృష్టిసారించి నిబంధనలు పాటించేలా చర్యలు తీసుకోవాల్సి ఉంది

## నివాసాల వద్ద మద్యం షాపు రద్దు చేసి భద్రత కల్పించండి

### స్థానిక ప్రజలు నిరసనతో వేడుకోలు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** రైల్వేస్టేషన్‌కు సమీపంలోనున్న కస్తూరిబాయి వీధిలో జన నివాసాల మధ్య మద్యం షాపు ఏర్పాటు చేస్తే తమకు భద్రత ఉండదని, సంబంధిత అధికారులు స్పందించి కొత్తగా ఏర్పాటు చేసే మద్యం షాపు రద్దు చేయాలని స్థానిక మహిళలు నిరసనతో విజ్ఞప్తి చేశారు. ఇటీవల కూటమి ప్రభుత్వం నూతన మద్యం పాలసీతో విచ్చల విడిగా షాపులు కేటాయింపుతో నివాసాల మధ్య షాపును ఏర్పాటు చేసే ప్రయత్నాన్ని వ్యతిరేకిస్తూ కస్తూరిబాయి వీధి మహిళలు మద్యం షాపు ఏర్పాటు చేయనున్న స్థలం వద్ద బుధవారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా స్థానిక మహిళలు శిరీష, జ్యోతి మీడియాతో మాట్లాడారు. రైల్వేస్టేషన్ ప్రక రైల్వే ప్రహరీ గోడ ఆనుకొని ఉన్న కస్తూరిబాయి వీధిలో సుమారు 600 కుటుంబాలు నివాసం ఉంటున్నామని తెలిపారు. గతంలో ఆర్సీ రోడ్డు అండర్ బ్రిడ్జి నిర్మాణ కాక ముందు రైల్వే స్టేషన్ పక్క వీధి గుండా ఆర్సి రోడ్డుకు వెళ్లేందుకు దారి ఉండేదన్నారు. బ్రిడ్జి నిర్మాణంతో ఆ దారి మూసివేశారని తెలిపారు. ప్రస్తుతం రైల్వే స్టేషన్ ప్రక్కనున్న వీధి గుండానే ఇక్కడ నివాసాల ప్రజలు వెళ్లాల్సిన పరిస్థితి ఉందన్నారు. దీనికి తోడు ఇ వీధిలో పాఠశాల ఉండడం, ప్రక్కనే రైల్వేస్టేషన్ కావడంతో నిత్యం యాత్రికుల రద్దీ ఉండడం, సమీపంలో శ్రీగోవిందరాజస్వామి ఆలయం కూడా ఉందన్నారు. తమ నివాస ప్రాంతంలో మద్యం షాపు ఏర్పాటు చేస్తే మద్యం సేవించిన వారితో పిల్లలకు, మహిళలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతాయని, తమకు భద్రత ఉండదని తెలిపారు. గతంలో తమ వీధి మొదట మద్యం షాపు కారణంగా తీవ్ర ఇబ్బందులు పడ్డామని, తామంతా విజ్ఞప్తి చేయడంతో ఆ మద్యం షాపును సైతం దూరంగా మార్పు చేశారని గుర్తు చేశారు. ప్రస్తుతం అధికారి పార్టీ వారు మరింత బరితెగించి జన నివాసాల మధ్య మద్యం షాపు ఏర్పాటుతో ఆదాయం పొందాలని చూస్తున్నారని వాపోయారు. తమ వీధి మొదట ఉన్న జీపులు పార్కింగ్ స్థలంలో మద్యం షాపు ఏర్పాటు చేయకుండా అధికారులు చర్యలు తీసుకొని తమ బతుకులకు భద్రత కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజలు భూషణమ్మ, రమేష్, కృష్ణమ్మ, జయమ్మ, లక్ష్మమ్మ, మధు, కమలముని, కుమారి, ధనలక్ష్మి, స్థానికులు పాల్గొన్నారు.



## మండలంలో మూసివేత దిశగా పలు పాఠశాలలు

**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేయండి, ప్రభుత్వ పాఠశాలల్లో హాజరు శాతం పెంచండి అంటూ ప్రభుత్వం పలు సూచనలు చేసినా పెద్దపంజాణి మండలంలో మండల విద్యాశాఖ అధికారులు వ్యవహరిస్తున్నతీరు పలు విమర్శలకు దారితీస్తోంది. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకొనుటకు అన్ని వసతులు ఉన్నా పాఠశాలల్లో విద్యార్థుల శాతం ఆశాజనకంగాలేదని పలు పాఠశాలలు మూసివేత దిశగా కొనసాగుతున్నాయనేది యదార్థం. ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడికి పోదాం, విద్యాప్రవేశం వంటి కార్యక్రమాలను మండల స్థాయిలో తూతూ మంత్రంగా నిర్వహించి కేవలం ఫోటోలకు మాత్రమే ఫోజులు ఇచ్చి ఆశించిన స్థాయిలో ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్పించుట జరగలేదని బాహాటంగా విమర్శలు వస్తున్నాయి. పెద్దపంజాణి మండలంలో కూరగాయల కొత్తపల్లి,నగిరెపల్లి, చీకల దిన్నేపల్లి,చెన్నారెడ్డి పల్లి, వలసపల్లి, చిన్న వెలగటూరుకంగాణంబండ గ్రామాలలో పాఠశాలలకు పిల్లలు హాజరు సరిగాలేక మూసివేతదిశగా ఉన్నాయని మండలంలో తీవ్రంగా చర్చించుకుంటున్నారు. విద్యాశాఖపై ప్రజా ప్రతినిధులు మండిపడినా పెద్దపంజాణి మండల విద్యాశాఖ అధికారులలో మార్పులేదనే విషయం స్పష్టంగా తెలుస్తోంది. విద్యార్థుల హాజరు సరిగాలేని గ్రామాలలో ప్రభుత్వ బడులలో విద్యార్థులను చేర్పించాలని తల్లిదండ్రులకు అవగాహన కల్పించలేకపోవడం, ప్రభుత్వ బడుల్లో విద్యార్థులను చేర్పించేందుకు ప్రభుత్వం అనేక పథకాలు చేపట్టినా మండల స్థాయిలో మండల విద్యాశాఖ అధికారులు కేవలం ఫోటోలకు మాత్రమే పరిమితమై ప్రభుత్వ లక్ష్యాన్ని నీరుగార్చి, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను చేర్పించుట పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించడం కూడా కారణమని కూడా పలువురు విమర్శిస్తున్నారు. పెద్దపంజాణి మండలంలో పాఠశాలల మూసివేతల విషయమై పెద్దపంజాణి మండల ఎంఈఓ-2 తులసీరామ్‌ను సూర్య దినపత్రిక విలేకరి వివరణ కోరగా ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం విద్యార్థుల హాజరుతో నిమిత్తం లేకుండా పాఠశాలలను కొనసాగిస్తామని, ఏ పాఠశాలను మూసివేయడం జరగదని , దీంతో మండలంలో ఏ పాఠశాల కూడా మూసివేసే ప్రసక్తి లేదని తెలిపారు.

## విద్యుత్ కార్యాలయంలో ఆయుధ పూజ

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం విద్యుత్ కార్యాలయంలో బుధవారం ఆయుధ పూజా కార్యక్రమం కార్యాలయ అధికారులు వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా అధికారి ఎస్ఈ సురేంద్ర నాయుడు పాల్గొని పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం కార్యాలయ ఆవరణంలో మొక్కలు నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. అనంతరం కార్యాలయ ఆవరణంలో తొట్టంబేడు, బిఎన్ కండ్రిగ. ఏర్పేడు. కేవీబి పురం. మండలాలకు సంబంధించిన ఏఈలు. డీఈలు. పాల్గొన్నారు. ఎన్నడూ లేని విధంగా అందరు కుటుంబ సభ్యులు ఒకే వేదికగా పాల్గొనడం అభినందనీయమని సురేంద్రనాయుడు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిజిఎం ధర్మ గని. ఈఈ వాసిరెడ్డి. ఏడిఈలు సుధాకర్. సుబ్రమణ్యం. ఏఏఓ నాగేశ్వరరావు. ఏఈలు శివప్రసాద్. బాలాజీ. రాజేష్. నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



## ఎంజీఎం విద్యార్థికి అభినందనలు

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి ఎంజీఎం స్కూల్ విద్యార్థులు డిస్ట్రిక్ట్ లెవెల్ బ్యాట్మెంటన్ అండర్ 14 గర్ల్స్ సింగిల్స్ విభాగంలో 8వ తరగతి ఎస్.కె.సనా ఫిర్దోస్ ప్రథమ బహుమతి సాధించి, స్టేట్‌లెవెల్ కాంపిటీషన్‌కు ఎంపికయ్యారు. జువేరియా యాస్మిన్ టెన్త్ క్లాస్ అండర్ 19 విభాగంలో డిస్ట్రిక్ట్ లెవెల్ చెస్ ఛాంపియన్ షిప్ ప్రథమ స్థానం పొంది స్టేట్ లెవెల్ కాంపిటీషన్‌కు ఎంపికయ్యారు. బహుమతులు సాధించిన విద్యార్థులను ఎంజీఎం గ్రూప్ డైరెక్టర్ గుడ్లూరు ఐశ్వర్య అభినందించారు. ఎంజిఎం గ్రూప్ డైరెక్టర్ ఐశ్వర్య మాట్లాడుతూ పిల్లలకు క్రీడలు పట్ల అవగాహన కల్పించే విధంగా తల్లిదండ్రులు ప్రోత్సహించాలి అని సూచించారు. క్రీడలు పిల్లలకు శారీరిక దారుఢ్యం ఇమ్యూనిటీ పరంగా పిల్లల మేధ సంపత్తి రెట్టింపు అవుతుందని ఈ కార్యక్రమం ద్వారా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంజిఎం గ్రూప్ డైరెక్టర్ గుడ్లూరు ఐశ్వర్య విద్యార్థి పాల్గొన్నారు.



## నగరపాలక సంస్థ ఏసీపీగా నాగేంద్ర బాధ్యతలు స్వీకరణ

**చిత్తూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్:** చిత్తూరు నగరపాలక సంస్థ అసిస్టెంట్ సిటీ ప్లానర్ నాగేంద్ర బుధవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఆయన చిత్తూరు నగరపాలక సంస్థ టిఓగా విధులు నిర్వహించి అప్పటి ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధుల ఆదేశాల మేరకు సంతపేట రోడ్డు, హైరోడ్డు రోడ్డు, వైన్డింగ్ చేసి ప్రజల మన్ననలు పొందారు. కరోనా సమయంలో నగర ప్రజల కోసం అనేక సేవా కార్యక్రమాలు చేపట్టారు. అనంతరం జరిగిన బదిలీలో కడప ఏసిపిగా వెళ్ళారు. బదిలీపై బుధవారం చిత్తూరు ఏసిపిగా బాధ్యతలు స్వీకరించారు. ఆయనను పలువురు మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్, నగర మేయర్ అముద, కమిషనర్ నరసింహ ప్రసాద్‌ను ఏసిపి నాగేంద్ర మర్యాదపూర్వకంగా కలిశారు.



## ఏబిఆర్ఎస్ఎం నూతన కమిటీ ఎంపిక

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** అఖిల భారతీయ రాష్ట్రీయ సైక్సిక్ మహా సంఘం రాష్ట్ర నూతన కమిటీ ఎంపిక చేశారు. ఏబిఆర్ఎస్ఎం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాఖ ప్రతినిధులు సమావేశం ఒంగోలులోని క్యూఐఎస్ విద్యా సంస్థలలో ఆ సంఘం సహ సంఘటన కార్యదర్శి గుంత లక్ష్మణ్ అధ్యక్షతన బుధవారం నిర్వహించారు. ఈ సమావేశానికి రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాలు, ప్రభుత్వ డిగ్రీ, ఇంటర్మీడియట్, ఇంజనీరింగ్ కళాశాలలో పనిచేస్తున్న ఏబిఆర్ఎస్ఎం ప్రతినిధులు పాల్గొన్నారు. రాష్ట్రంలోని విద్యావ్యవస్థలో అధ్యాపకులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను సమావేశంలో సుదీర్ఘంగా చర్చించి పలు తీర్మానాలు ఆమోదించారు. అనంతరం ఏబిఆర్ఎస్ఎం సహ సంఘటన కార్యదర్శి గుంత లక్ష్మణ్ నూతన కమిటీని ప్రకటించారు. ఏబిఆర్ఎస్ఎం డిగ్రీ కళాశాలల అధ్యాపకుల సంఘం అధ్యక్షులుగా డాక్టర్ డిఎస్‌విఎస్ బాలసుబ్రహ్మణ్యం (ఎస్ఆర్ఆర్ అండ్ సివిఆర్ డిగ్రీ కళాశాల, విజయవాడ) ప్రధాన కార్యదర్శిగా డాక్టర్ కాశి బాబు,(డాక్టర్ కేబీఆర్ గవర్నమెంట్ డిగ్రీ కళాశాల, మాచర్ల) ఇంజనీరింగ్ కళాశాలల అధ్యాపకుల సంఘం అధ్యక్షులుగా ప్రొఫెసర్ సి.శశిధర్ (జేఎన్టీయూ, అనంతపురం,) ప్రధాన కార్యదర్శిగా డాక్టర్ ప్రొఫెసర్ ముప్పాళ్ళ లక్ష్మణరావు (ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజీ, కందుకూరు) ఇంటర్మీడియట్ కళాశాలల అధ్యాపకుల సంఘం అధ్యక్షులుగా శరత్ చంద్రశేఖర్ (గవర్నమెంట్ జూనియర్ కాలేజీ బొమ్మసముద్రం, చిత్తూరుజిల్లా) ప్రధానకార్యదర్శిగా డాక్టర్ నరసయ్య (గవర్నమెంట్ జూనియర్ కళాశాల పెద్దపప్పూరు, అనంతపురం జిల్లా) ఎంపిక చేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ వైవి.రామిరెడ్డి, డాక్టర్‌రంగనాథ్ పాల్గొన్నారు. రాబోయే రోజులలో ఆంధ్రప్రదేశ్‌లోని అధ్యాపకుల సమస్యల పరిష్కారానికి తమవంతు కృషి చేస్తామని నూతన అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు తెలియజేశారు.




# కూలిన రాజు కాలువ గోడలు.. ప్రజాధనం వృథా

### నాసిరకం పనులతో కూలిన గోడలు

**కుప్పం, మేజర్‌న్యూస్:** కుప్పం పట్టణంలో గత వైయస్ఆర్సీపీ ప్రభుత్వ హయాంలో చేపట్టిన పనుల్లో నాణ్యత లోపించడంతో ఒక్కొక్కటిగా కూలిపోతున్నాయని పట్టణ ప్రజలు,ప్రముకులు ఆరోపిస్తున్నారు.దీనికి నిదర్శనమే కుప్పం పట్టణ మధ్యలో రాజు కాలువ కోసం నిర్మించిన కాలువ పక్క గోడలు వివరాలలోకి వెళితే..డీ.కే పల్లి చెరువు నుంచి మరువనీరు కుప్పం మీదుగా బంగారునత్తం చెరువుకు చేరుకుంటుంది. కుప్పం మీదుగా పాతపేట బ్రిడ్జి గుండా నీరు వెళుతుంది.



నీరు వెళ్లే ప్రతిసారి నీరు ఎక్కువ కావడంతో పక్కనున్న ఇళ్లల్లోకి, పొలాల్లోకి నీరు చేరేది.ఇందుకోసం అప్పటి వైసిపి ప్రభుత్వం దలవాయి కొత్తపల్లి మరువనీరు కుప్పం టౌన్ లో ప్రవేశించే ప్రదేశం నుంచి దామలచెరువు వరకు కాలువకు ఇరువైపులా కాంక్రీట్ గోడల నిర్మాణం చేపట్టారు.లక్షలాది రూపాయలు వెచ్చించి గోడల నిర్మాణం చేపట్టిన పట్టుమని రెండు సంవత్సరాలు కూడా నిలవకుండా చిన్న పాటి వర్షాలకి కాలువ గోడలు అక్కడక్కడ కూలిపోయాయి. దీంతో లక్షలాది రూపాయలు ప్రజాధనం వృధా అయ్యింది.

**నాణ్యత లోపంతోనే కూలిన గోడలు...** కాలువ నిర్మాణ సమయంలో నాణ్యత ప్రమాణాలు పాటించకపోవడం వలన కాలువ గోడలు కూలిపోతున్నాయని కుప్పం ప్రజలు ఆరోపిస్తున్నారు. లక్షలాది రూపాయలు వెచ్చించి దశాబ్దాలు పాటు ఉండాల్సిన గోడలు ఇలా కూలిపోవడంతో పాత పరిస్థితి ఎదురయ్యే ప్రమాదం ఉందని జనం ఆవేదన చెందుతున్నారు.అధికారులు స్పందించి కాలువ గోడలకు మరమ్మత్తులైన చేపడితే ప్రస్తుతానికి ప్రమాదం తప్పుతుందని అంటున్నారు.వర్షాకాలం కావడంతో అధికారులు ఎంత త్వరగా స్పందిస్తే అంత ప్రమాదం తప్పుతుందంటున్నారు.

## పల్లెల్లో పడకేసిన పారిశుద్ధ్యం

**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** మండలంలోని వివిధ గ్రామపంచాయతీలలో తుఫాను కారణంగా అక్కడక్కడ వర్షపు నీరు నిల్వఉండి, పాచిలాగా ఏర్పడుతుంది. అలాగే దానికి తోడు గ్రామాలలో డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేక రోడ్డు పైనే మురుగునీరు ప్రవహిస్తుంది. గత ప్రభుత్వంలో డ్రైనేజీ కాలవలు సరిగాలేనందున కూటమి ప్రభుత్వానికి డ్రైనేజీ సవాళ్ళుగా మారాయి.

గత ఐదు సంవత్సరాల నుండి గ్రామాలలో ఎక్కడగాని చేయలేదని గ్రామాలలో ప్రజలు వాపోచున్నారు. కూటమి ప్రభుత్వం ఏ కార్యక్రమాలు చేయాలన్న కొత్తగా ఏర్పాటైన ప్రభుత్వం కాబట్టి అంచెలంచెలుగా, ఒక్కొక్క కార్యక్రమాలు చేసుకుంటూ అభివృద్ధి వైపు



దూసుకెళ్తుందని, ఈ మధ్య కొన్ని గ్రామాలలో సీసీ రోడ్లు నిర్మాణాలు చేపట్టారని, గ్రామస్తులన్నారు. అయితే ప్రస్తుతం గ్రామ పంచాయతీలో కార్యదర్శులు ట్రాన్స్‌ఫర్లు జరుగు తుండటంతో కొత్తగా వచ్చిన వారికి వచ్చిరాగానే సమస్యలు స్వాగతం పలుకుతున్నట్లుంది.

## సింగార పేటకు దారేది..?

**వర్షపు నీరు నిండడంతో తీవ్ర ఇబ్బందులు సింగార పేట గ్రామస్తులు**

**ఆ దారిలో మేము వెళ్లలేం... గ్రామస్తుల వెల్లడి**

**గుడిపాల, మేజర్‌న్యూస్:** గుడిపాల మండల కేంద్రంలో కమ్మతిమ్మపల్లి పంచాయతీలో గల చలి చీమలపల్లి నుండి సింగార పేటకు వెళ్లే రోడ్డు వర్షపు నీరు చేరడంతో చాలా దయనీయ స్థితిలో ఉన్నదని గ్రామస్తులు ఆవేదన చెందుతున్నారు. సింగర్ పేట గ్రామానికి దారేది అధికారులు చూపించాలని కోరుతున్నారు. ఆ రోడ్డు మార్గంలో వెళ్లాలంటే ప్రజలు భయపడుతున్నారు. చెన్నై –బెంగళూరు జాతీయ రహదారి నూతనంగా రహదారిని నిర్మిస్తున్నారు. నిర్మాణంలో భాగంగా చలి చీమల పల్లి నుండి సింగార పేటకు వెళ్లే రోడ్డు మార్గం వంతెన కింద రావడంతో వర్షపు నీరు వంతెన కింద చేరి సింగార పేట గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు .వంతెన కింద వర్షపు నీరు చేరడంతో ప్రతిరోజు ద్విచక్ర వాహనదారులు క్రిందపడి ప్రమాదాలకు గురవుతున్నారు. సంబంధించిన అధికారులు స్పందించి వెంటనే సమస్యను పరిష్కరించాలని సింగార పేట గ్రామస్తులు కోరుకుంటున్నారు.



## సీసీ కెమెరాల్లో చిక్కాడు..ఒకే రోజు రెండు చోట్ల చోరీ

### ఆ దొంగ ఈ దొంగ ఒక్కడే

**సూళ్లూరుపేట, మేజర్‌న్యూస్:** పట్టణంలో రెండు చోట్ల మంగళవారం రాత్రి చోరీ జరిగింది. ఈ రెండుచోట్ల దొరికిన సీసీ కెమెరాలలో రికార్డు అయిన దాన్ని బట్టి ఆ దొంగ రెండు చోట్ల చోరీలకు పాల్పడినట్లు తెలుస్తుంది. అర్ధరాత్రి 12గంటల సమయంలో జియన్ టీ రోడ్‌లో ఉన్న ఆంధ్ర స్టీల్స్ హార్డ్‌వేర్ షాపు తాళాలు పగులగొట్టి దొంగ లోపలికి వెళ్లి అక్కడ కాష్ కౌంటర్లో ఉన్న సుమారు లక్ష రూపాయిలు వరకు చోరీ చేశారు, అక్కడనుండి మరో మూడు గంటల సమయంలో కోలమిట్టలోని జాయ్ మెడికల్ షాపు తలుపులు పగలగొట్టి అక్కడ



కూడా ఇరవై వేల రూపాయిల వరకు చోరీ చేశాడు. ఈ చోరీలకు పాల్పడిన యువకుడు వెనక బ్లూ కలర్ బ్యాగు త గి లిం చ ు కొ ని ఉన్నాడు. మొన్న అర్ధరాత్రి బైక్ చోరీ నిన్న రెండు చోట్ల షాపుల్లో చోరీ ఇలా అదుపులోకి రాని చోరీలతో స్థానికులు భయపడుతున్నారు. సీసీ కెమెరాల్లో చిక్కిన దొంగ ఆంధ్రా దొంగా లేక తమిళనాడుకి చెందిన వ్యక్తి అన్న విషయం పేట పోలీసులకు సవాలుగా మారింది అయితే ఈ దొంగ దొరుకుతాడో లేదా చూడాలి.



**CHANGE OF NAME**

I, **BATHALA BHASKARA NAIDU,** (Old Name) R/o, 2-37, Gundlakandriga, Gudimallam, Yerpedu, Tirupati DT AP. Have Changed My Name As BATHALA BHASKAR NAIDU (New name), S/O BATHALA SUBRAMANYAM NAIDU.



## టిడ్కో ఇళ్ళ కేటాయింపులో ప్రాధాన్యత ఇవ్వండి

**- ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు**

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** జనసేన పార్టీ సీనియర్ నాయకులు వేములపాటి అజయ్ కుమార్ ఏపీ టిడ్కో చైర్మన్‌గా బుధవారం బాధ్యతలు స్వీకరించారు. విజయవాడ ఆర్టీసీ కాంప్లెక్స్ లోని టిడ్కో కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు పాల్గొని టిడ్కో చైర్మన్ అజయ్ కుమార్‌ను ఘనంగా సత్కరించి శ్రీవారి ప్రసాదాలు అందజేసి అభినందనలు తెలిపారు. తిరుపతి నియోజకవర్గంలో టిడ్కో ఇళ్ల కేటాయింపుల్లో ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. టిడ్కో చైర్మన్ సానుకూలంగా స్పందించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. అలాగే జనసేన నగర అధ్యక్షుడు రాజారెడ్డి టిడ్కో చైర్మన్ అజయ్ కుమార్ ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలను అందించి ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు.

## ఘనంగా సుగుణమ్మ పుట్టినరోజు వేడుకలు

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి, మాజీ ఎమ్మెల్యే మన్నూరు సుగుణమ్మ పుట్టినరోజు వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగు తమ్ముళ్లు నగరంలో అన్నదాన కార్యక్రమాలు చేపట్టారు. ఈ మేరకు రుయా ఆస్పత్రి వద్ద టిడిపి బీసీ నాయకులు, గాండ్ల సాధికార కమిటీ రాష్ట్ర సభ్యులు జగన్నాథం, టిడిపి పార్లమెంటు ఉపాధ్యక్షులు మునిశేఖర్ రాయల్, తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి ఆర్ పి శ్రీనివాసులు ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. అలాగే నాలుగు కాళ్ల మండపం వద్ద టిడిపి నాయకులు ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమానికి టిడిపి రాష్ట్ర కార్యదర్శి దంపురి భాస్కర్ యాదవ్, నగర అధ్యక్షులు వట్టికుంట శంకర్ నారాయణ ముఖ్య అతిథులుగాహాజరై కేక్ కట్ చేసి కార్యకర్తలకు పంచిపెట్టి, పేదలకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులకు అండగా నిలుస్తూ పార్టీ విజయానికి ఎనలేని సేవలు అందించారని కొనియాడారు. అన్ని వర్గాల ప్రజల సమస్యలు తెలుసుకుంటూ వాటిని పరిష్కరిస్తూ ప్రజలకు అండగా నిలుస్తున్నారు. కార్యకర్తల కష్టసుఖాల్లో వారికి అండగా నిలుస్తూ వారందరికీ పదవులు కల్పిస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేశారన్నారు. సుగుణమ్మ ఉన్నత పదవులు చేపట్టి ప్రజా సంక్షేమానికి పూజ చేసేందుకు శ్రీవారి ఆశీస్సులు మెండుగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఆనంద నాయుడు, సత్యవతి కరాటే చంద్ర తెలుగు తమ్ముళ్లు కార్యకర్తలు పాల్గొన్నారు.





# ఘనంగా ఎన్టీఆర్ జలాశయంలో గంగా హారతి, సారె సమర్పణ

**- జలాశయం గేట్లు ఎత్తి నీటిని విడుదల చేసిన చిత్తూరు, పూతలపట్టు ఎమ్మెల్యేలు గురజాల జగన్ మోహన్, మురళీమోహన్**

**చిత్తూరు అర్బన్, పెనుమూరు మేజర్‌న్యూస్:** పెనుమూరు మండలంలోని కలవకుండా పంచాయతీ పరిధిలోని ఎన్టీఆర్ జలాశయం నీటితో నిండడంతో చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్, పూతలపట్టు ఎమ్మెల్యే మురళీ మోహన్‌లు ప్రత్యేక పూజలు చేసి గంగా హారతి ఇచ్చి సారె సమర్పించారు. బుధవారం చిత్తూరు ఎమ్మెల్యే, స్థానిక ప్రజా ప్రతినిధులు మురకంబట్టు నుంచి ద్విచక్ర వాహనాలపై భారీ ర్యాలీగా ఎన్టీఆర్ జలాశయానికి చేరుకున్నారు. అనంతరం చిత్తూరు, పూతలపట్టు ఎమ్మెల్యేలు, మేయర్ ఎస్ అముద, కమిషనర్ పి. నరసింహ ప్రసాద్ లు గంగమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎన్టీఆర్ జలాశయంపై వేదమంత్రాలతో ప్రత్యేక పూజలు నిర్వహించి జలాశయం నీటికి హారతి ఇచ్చారు. పసుపు, కుంకుమ, పండ్లు, పుష్పాలతో కూడిన సారెను జలాశయం నీటికి సమర్పించారు. అనంతరం రెండు గేట్లను పైకెత్తి నీటిని దిగువకు విడుదల చేశారు.

**అతి త్వరలో చిత్తూరుకు అడవిపల్లె రిజర్వాయర్ నీరు :** ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్



మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాడు ఒక మంచి ఆలోచనతో ఎన్టీఆర్ జలాశయాన్ని నిర్మించారని ఆయన ఆశీస్సులు ఫలితంగా నేడు చిత్తూరు నగర ప్రజానీకంతో పాటు.. పూతలపట్టు, జీడి నెల్లూరు నియోజకవర్గాల్లోని ప్రజల అవసరాలు తీరుస్తుందన్నారు. ఎన్టీఆర్ జలాశయం నుండి చిత్తూరు నగర నీటి అవసరాల కోసం 5 ఎంఎల్డీ నీటిని వినియోగిస్తున్నామని... అదనంగా మరో ఐదు ఎంఎల్డీల నీటిని వినియోగించుకునేలా ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినట్లు చెప్పారు. ఎన్నికలకు ముందు చిత్తూరు నగర ప్రజలకు ఇచ్చిన హామీ ప్రకారం అడవిపల్లె రిజర్వాయర్ నుంచి అతి త్వరలోనే చిత్తూరుకు నీటి సరఫరా అవుతుందన్నారు. ఉన్న అడ్డంకులు అన్నిటిని తొలగించామని, ఇచ్చిన హామీని బాధ్యతాయుతంగా పూర్తి చేస్తున్నామని చెప్పారు. పూతలపట్టు ఎమ్మెల్యే డా.మురళి మోహన్ మాట్లాడుతూ.. కరువు ప్రాంతమైన చిత్తూరు జిల్లాలో ఎన్టీఆర్ జలాశయాన్ని నిర్మించి చిత్తూరు, పూతలపట్టు, జేడి నెల్లూరు నియోజకవర్గాల ప్రజలకు ఎంతో మేలు చేసిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి దక్కుతుందన్నారు. వృధాగా పోయే నీటిని అడ్డుకట్ట వేసి వ్యవసాయానికి దన్నుగా నిలిచారన్నారు. రైతుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. కమీషనర్ పి నరసింహ ప్రసాద్ మాట్లాడుతూ.. ఎన్టీఆర్ జలాశయం నుండి చిత్తూరు నగరానికి ప్రస్తుతం వినియోగిస్తున్న 5 ఎంఎల్డీల నీటికి అదనంగా 5 ఎమ్ఎల్డీల నీటిని వినియోగించేలా చర్యలు తీసుకోవాలని చిత్తూరు ఎమ్మెల్యే గారి ఆదేశాల మేరకు ప్రతిపాదనలను సిద్ధం చేసి ప్రభుత్వానికి పంపినట్లు చెప్పారు.

అడవిపల్లి రిజర్వాయర్ నుండి చిత్తూరు నగరానికి నీటి సరఫరా చేయడంలో ఉన్న సాంకేతిక ఇబ్బందులు అన్నిటిని పరిష్కరించామన్నారు. సంవృద్ధిగా వర్షాలు కురిసి, జలాశయాలు నిండడంపై మేయర్ ఎస్ అముద, మాజీ ఎమ్మెల్సీ బీఎన్ రాజహసింహులు సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మాజీ మేయర్ కఠారి హేమలత, ఇరిగేషన్, నగరపాలక అధికారులు, తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి వెంకిటీల సురేంద్ర కుమార్, పార్టీ సీనియర్ నాయకులు చెరుకూరి వసంత్ కుమార్, కాజూరు బాలాజి, సియస్ త్యాగరాజన్, డెప్యూటీ మేయర్ రాజేష్ కుమార్ రెడ్డి, పెనుమూరు మండల తెదేపా అధ్యక్షులు రుద్రయ్య నాయుడు, ఉమ్మడి పార్టీల ప్రజా ప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు మరియు ప్రజలు పాల్గొన్నారు.



## చిత్తూరు జిల్లా ఏఆర్ అడిషనల్ ఎస్పీగా ఆర్.శివానంద కిషోర్ బాధ్యతలు స్వీకరణ

**చిత్తూరు అర్బన్, మేజర్ న్యూస్:** చిత్తూరు జిల్లా ఏ.ఆర్. అడిషనల్ ఎస్పీగా ఆర్.శివానంద కిషోర్ బుధవారం నగరం లోని స్థానిక ఏఆర్ పోలీసు కార్యాలయం నందు బాధ్యతలు స్వీకరించారు. అనంతరం జిల్లా ఎస్పీ వి.ఎన్.మణికంఠ చందోలును ఎస్పీ క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ 1992 బ్యాచ్‌లో ఆర్.ఎస్సైగా పోలీసుశాఖలో చేరానని, మొదటి పోస్టింగ్లో తిరుపతి ఏఆర్‌లో ఆర్ఎస్ఐగా విధులు నిర్వహించి అనంతరం 2000వ సం.లో ఆర్ఐగా పదోన్నతి పొంది చిత్తూరు తిరుపతి లో ఏ.ఆర్. నందు పోలీస్ ట్రైనింగ్ సెంటర్ నందు విధులు నిర్వర్తించి 2011వ సంలో డిఎస్పీగా చిత్తూరు లో పోలీస్ ట్రైనింగ్ సెంటర్ వైస్ ప్రిన్సిపాల్‌గా పిటిసి కళ్యాణి డ్యాం లోను వైస్ ప్రిన్సిపాల్, తిరుమలలో విజిలెన్సు అధికారిగా విధులు నిర్వహిస్తూ పదోన్నతి ద్వారా చిత్తూరు జిల్లా ఏ.ఆర్ అడిషనల్ ఎస్పీగా బాధ్యతలు చేపట్టడం జరిగిందన్నారు.





## పల్లె పండుగలో ఎమ్మెల్యే బొజ్జల

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి మండలం కలవగుంట పంచాయతీ గుండ్లపల్లి గ్రామంలో 6 లక్షలు రూపాయలతో సిసి రోడ్స్ కు శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఎమ్మెల్యేకి ఘన స్వాగతం గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీకాళహస్తి నియోజకవర్గంలో మొదటిగా ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును ఎమ్మెల్యే బాధితునికి అందించారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి తెలుగుదేశం పార్టీ నాయకులు. కార్యకర్తలు పాల్గొన్నారు.

## వివిధ దొంగతనాల కేసులో దొంగ అరెస్ట్

**- 20 లక్షలు విలువ చేసే బంగారం, వెండి స్వాధీనం**



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్ :** ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్‌లో డిఎస్పి నరసింహారావు ఆధ్వర్యంలో శ్రీకాళహస్తి పట్టణం తిరుపతి. బుచ్చినాయుడు కండ్రిగ ప్రాంతాలలో దొంగతనాలు చేస్తూ ఐదు కేసులలో దొంగని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలిస్తామని శ్రీకాళహస్తి డిఎస్పి తెలిపారు. సందర్భంగా ఆయన విలేకరులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్పి నర్సింహారావు మాట్లాడుతూ శ్రీకాళహస్తి. బిఎన్ కండ్రిగా రేణిగుంట. తిరుచానూరు. పోలీస్ స్టేషన్ లు పరిధిలో 5 చోట్ల దొంగతనాలు పాల్పడిన తమిళనాడు రాష్ట్రంకు చెందిన భరద్వాజం ప్రేమ్ కుమార్ అనే ముద్దాయి అరెస్టు చేసినట్లు డీఎస్పీ తెలిపారు. అతని వద్దనుండి 220 గ్రాములు బంగారం. 2180 గ్రాములు వెండి. లాప్టాప్. ఐఫోన్ స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. దొంగిలించిన సొత్తు విలువ సుమారు 20 లక్షలు రూపాయలు ఉంటుందన్నారు. సిసి ఫుటేజ్ లో ఆధారంగా స్థానిక ఆర్టీసీ బస్టాండ్ వద్ద అదుపులోకి తీసుకోవడం జరిగిందన్నారు. ముద్దాయి చెడు వ్యసనాలకు అలవాటు పడి తాళాలు వేసి ఉన్న ఇళ్లకు పగటిపూట రెక్కీ నిర్వహించి రాత్రిపూట దొంగతనాలు చేసేవాడని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ డి గోపి. బుచ్చినాయుడు కండ్రిగ సీఐ తిమ్మయ్య. వారి సిబ్బంది పాల్గొన్నారు.

# మాత శిశు ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలి

**- డిఎంహెచ్ఓ ప్రభావతి దేవి**

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** మాతా శిశు ఆరోగ్యం, అసంక్రమణ వ్యాధుల పై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా లోని వైద్య అధికారులకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ప్రభావతి దేవి ఆదేశించారు. ఇందులో భాగంగా బుధవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో డి ఎంహెచ్ ఓ ఆధ్వర్యంలో జిల్లాలోని వైద్యాధికారులతో జూమ్ కాన్ఫరెన్స్ ఆన్ అసంక్రమణ వ్యాధులు, మాత శిశు ఆరోగ్యం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా డిఎంహెచ్వో మాట్లాడుతూ అసంక్రమణ వ్యాధులైన బీపీ, షుగర్ ,థైరాయి డ్,క్యాన్సర్లు, గుండెజబ్బులు, ఒబిసిటీ మొదలగు వ్యాధులపై ప్రతిరోజూ ఆరోగ్య సేవలు అందిస్తూ యాప్ నమోదు చేయాలి. ఆరోగ్య ఆసరా పెన్షన్ తాలూకా క్రొత్త విధివిధానాలను ప్రతి ఒక్కరు తప్పక పాటించాలని మెడికల్ బోర్డు ఇచ్చిన సర్టిఫికెట్లు మాత్రమే అంగీకరిస్తామని తెలిపారు. మాత శిశు సంరక్షణ, గర్భిణీ స్త్రీలకు,బాలింతలకు, శిశువుల అందించాల్సిన సేవలను పక్కా ప్రణాళిక ప్రకారం సేవలు అందించాలన్నారు. అలాగే శిశువులకు పూర్తి వ్యాధి నిరోధక టీకాలను వంద శాతం పూర్తి చేయాలన్నారు. అప్పుడే మనము మాతృ ,శిశు మరణాలను తగ్గించగ లుగుతాం. అలాగే సెక్స్ రేషియో స్త్రీ పురుషుల మధ్య ఉన్న వ్యత్యాసాన్ని తొలగించాలన్నారు. అబార్షన్లు ప్రతినెల ఖచ్చితత్వంతో రిపోర్ట్ చేయాలన్నారు. సంక్రమణ వ్యాధులలో టీబీ, లేప్రోసి నోటిఫికేషన్ తో ప్రతినెల అచీవ్ చేయాలన్నారు. అసంక్రమణ వ్యాధులపై బిపి ,షుగర్, క్యాన్సర్ ,గుండెవ్యాధులు, థైరాయిడ్ పై ప్రజలకు అవగాహన కల్పించి సేవలు అందించాలన్నారు. ప్రతిరోజు అన్ని రకాల సేవలను వాటి ఆప్స్ నందు నమోదుచేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏపీ డి మియాలజిస్ట్ శ్రీవాణి, వైద్య అధికారులు రామ్మోహన్ ఇతరులు పాల్గొన్నారు.








# ఘనంగా కేదారేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ఠ, మహాకుంభాభిషేకం

**- పాల్గొన్న శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూర తారక శ్రీనివాసులు, మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి**

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** మండలంలోని వాంపల్లి గ్రామంలో నూత నంగా నిర్మించిన శ్రీశ్రీశ్రీ బాలత్రిపుర సుందరిదేవి సమేత కేదారేశ్వర స్వామి దేవస్థాన మహాకుంభాభిషేకం విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం అం గరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూర తారక శ్రీనివాసులు పాల్గొన్నారు. గ్రామ ప్రజలు స్వాగతం పలికారు అనంతరం స్వామి అమ్మవార్ల మహా కుంభాభిషేకం. విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమంలో పాల్గొన్నారు అనంతరం స్వామి అమ్మవాళ్లను ప్రత్యేక పూజలో పాల్గొని స్వామి అమ్మవార్ల తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా తారక శ్రీనివాసులు మాట్లాడుతూ గతంలో శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్మన్‌గా వచ్చి భూమి పూజ కార్యక్రమం పాల్గొనాలని తెలియజేశారు. అదేవిధంగా మహా కుంభాభిషేకం, విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొనడం నా అదృష్టంగా భావిస్తున్నాను అని తెలియజేశారు. ఈ దేవాలయం నిర్మాణం కార్యక్రమంలో దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్మన్ వెంకటేశ్వర్లు నాయుడు. కృషి ఈ గుడి నిర్మాణంలో కనబడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్మన్ వెంకటేశ్వర్లు నాయుడు దంపతులు. గ్రామ పెద్దలు కుమారస్వామి నాయుడు. కుప్పయ్య నాయుడు. జగరాజు పల్లి ముని. ముని కుమార్. ప్రసాద్. ఈశ్వర్ సాయి తదితరులు పాల్గొన్నారు.

విగ్రహ ప్రతిష్ఠలో బియ్యపు కుటుంబం: వాంపల్లి గ్రామంలో శ్రీ శ్రీ శ్రీ బాలా త్రిపుర సుందరీ దేవి సమేత కేదారేశ్వర స్వామి మహా కుంభాభిషేక మహోత్సవంలో మాజీ శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి తనయుడు బియ్యపు ఆకర్ష రెడ్డి పాల్గొన్నారు. వాంపల్లి గ్రామంలో శివాలయం నిర్మించడానికి నాడు ఎమ్మెల్యేగా ఉన్న బియ్యపు మధుసూదన్ రెడ్డిని గ్రామస్తులు కోరగా నాడు అధికారంలో ఉన్న మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డితో మాట్లాడి దేవాలయం కొరకు స్థలం కేటాయించారు. ఈ సందర్భంగా ఈరోజు కుంభాభిషేక మహోత్సవానికి విచ్చేసిన ఆయన తనయుడు వద్ద గ్రామస్తులు ఇక్కడ శివాలయం నిర్మించడానికి కారణం మీ నాన్నని. త్వరలో అందరికీ మంచి రోజులు వస్తాయని శివయ్య మనందరికీ తోడుగా ఉంటారని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర్లు నాయుడు. ఈశ్వర్ నాయుడు. మధు నాయుడు. రంగారావు నాయుడు. తిరుపాల్ నాయుడు. రమణప్ప నాయుడు. ప్రసాద్. గుణ. వెంకటరత్నం. శ్రీకాళహస్తి మండల వైఎస్ఆర్సిపి యువజన విభాగం అధ్యక్షుడు రెడ్డిపల్లి సర్పంచ్ వెంపల్ల సురేంద్ర యాదవ్. వైస్ ఎంపీపీ అక్కుపల్లి భానుమూర్తి యాదవ్. ఇనగలూరు సర్పంచ్ చెలికం నాగరాజ రెడ్డి. వెంకటరమణయ్య. తిమ్మవరం శేఖర్ యాదవ్. నక్క పెంచలయ్య. దామతోటి ముని. నాగభూషణం యాదవ్. చెంచయ్య యాదవ్. ఈగల హరిబాబు రాయల్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే నెలవల విజయశ్రీకి జన్మదిన శుభాకాంక్షలు

**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ జన్మదిన శుభాకాంక్షలను తెలియజేసిన కొండేపాటి గంగాప్రసాద్ సూళ్లూరుపేట నియోజకవర్గ తొలి మహిళా శాసనసభ్యురాలు నెలవల విజయశ్రీ జన్మదినం సందర్భంగా సూళ్లూరుపేట పట్టణములోని వారి స్వగృహానికి వెళ్లి పుట్టినరోజు శుభాకాంక్షలను తెలియజేసి, ఆశీర్వదించిన ప్రముఖ పారిశ్రామికవేత్త కొండేపాటి గంగాప్రసాద్, వెంకటగిరి శాసనసభ్యులు కురుగొండ్ల రామకృష్ణ,గూడూరు శాసనసభ్యులు పాశం సునీల్ కుమార్, పెనుశిల దేవస్థానం మాజీ పాలకమండలి చైర్మన్ నానాజీ,సూళ్లూరుపేట పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఆకుతోట రమేష్ పాల్గొన్నారు.





# శ్రీవారి సేవలో పలువురు తెలంగాణా ప్రముఖులు

**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని తెలంగాణ రాష్ట్ర మహిళా శిశుసంక్షేమ శాఖ మంత్రి సీతక్క దర్శించుకున్నారు. బుధవారం వేకువజాము శ్రీవారికి పుష్పాలు అలంకరించే తోమాల సేవలో కుటుంబ సభ్యులతో కలసి పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శన అనంతరం ఆలయ రంగనాయకుల మండపంలో వేద పండితులు వేదశీర్వచనం అందించగా ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదు అందజేసి పట్టువస్త్రంతో సత్కరించారు. ఆలయం వెలుపల సీతక్క మీడియాతో మాట్లాడుతూ త్యాగాల కుటుంబం నుంచి వచ్చిన మహిళా నేత ప్రియాంక గాంధీ వయనాడ్‌లో నామినేషన్ వేస్తున్న శుభసందర్భంలో ఆమె ఘనవిజయం సాధించాలని ఆకాంక్షించారు. కుటుంబ సమేతంగా శ్రీవారిని దర్శించుకోవడంతో చాలా సంతోషంగా ఉందని. రేవంత్ రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడక మొక్కులు చెల్లించుకోవాలని అనేక సార్లు అనుకున్న నేడు ఆ మొక్కులు చెల్లించుకునే భాగ్యం దక్కిందన్నారు. ఇరు తెలుగురాష్ట్రాలు అభివృద్ధిలో ముందుకు వెళ్లాలని కోరుకున్నట్లు తెలిపారు.

**శ్రీవారిని దర్శించుకున్న తెలంగాణ ప్రభుత్వ సలహాదారులు :** వేంకటేశ్వర స్వామి వారిని తెలంగాణ ప్రభుత్వ సలహాదారులు కేఎస్ శ్రీనివాస రాజు దర్శించుకున్నారు. బుధవారం వేకువజాము శ్రీవారికి పుష్పాలు అలంకరించే తోమాల సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శన అనంతరం ఆలయ రంగనాయకుల మండపంలో వేద పండితులు వేదశీర్వచనం అందించగా ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదు అందజేసి పట్టువస్త్రంతో సత్కరించారు.





## దేశం మొత్తం కుప్పం వైపు చూసేలా

# అభివృద్ధి చేద్దాం...

**- ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్**

**గుడిపల్లి, కుప్పం మేజర్‌న్యూస్:** దేశ మొత్తం కుప్పం అభివృద్ధి వైపు చూసేలా చేయడమే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు లక్ష్యమని తెలుగుదేశం పార్టీ కుప్పం నియోజకవర్గ సమన్వయ కమిటీ చైర్మన్, ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ అన్నారు. బుధవారం గుడిపల్లి మండల పరిధిలోని మల్లప్ప కొండ అభివృద్ధి కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్, టిడిపి కుప్పం నియోజకవర్గ ఇన్చార్జ్, ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ పిఎస్ మునిరత్నం, కడా ప్రాజెక్ట్ డైరెక్టర్ వికాస్ మర్మత్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ మాట్లాడుతూ... రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సహకారంతో దేశం మొత్తం కుప్పం వైపు చూసేలా టూరిజం ను అభివృద్ధి చేస్తామన్నారు. కుప్పం నియోజకవర్గంలో అద్భుతమైన ప్రదేశాలు, పురాతన ఆలయాలు ఉన్నాయన్నారు. కుప్పం ప్రాంతంలోని అనేక ప్రదేశాలతో పాటు పురాతన దేవాలయాలను టూరిజంగా అభివృద్ధి చేసుకుంటే ఆదాయంతో పాటు ఉపాధి లభిస్తుందన్నారు. కడా ప్రాజెక్ట్ డైరెక్టర్ వికాస్ మర్మత్ ఇప్పటికే ప్రణాళికలు సిద్ధం చేసినట్లు తెలిపారు. మల్లప్ప కొండ ఆలయాన్ని ఎన్డీఏ ప్రభుత్వంలో మరింత అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. సమావేశంలో గుడిపల్లి మండల పార్టీ అధ్యక్షుడు టి.ఎం బాబు నాయుడు, తెలుగుదేశం పార్టీ సలహాదారుడు నరేష్ ఆచారి, తెలుగుదేశం పార్టీ నేతలు, ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## ఏపీఎస్పీడీసీఎల్‌కు జాతీయ అవార్డు



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ కు జాతీయ స్థాయిలో అవార్డు లభించింది. న్యూఢిల్లీలోని ఓ ప్రైవేట్ హెూటల్ ఈనెల 22, 23వ తేదీల్లో ఇండియన్ చాంబర్ ఆఫ్ కామర్స్ ఆధ్వర్యంలో సదస్సు జరిగింది. ఈ సదస్సులో డిస్కమ్‌ల పనితీరు అంశంలో జాతీయ స్థాయిలో ఏపీఎస్పీడీసీఎల్ రెండవ ర్యాంకు సాధించినట్లు సదస్సు తీర్మానించింది. ఈ మేరకు బుధవారం జరిగిన అవార్డు ప్రధానోత్సవ కార్యక్రమంలో ఏపీ ఎస్పీడీసీఎల్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ కె. సంతోష రావు తరపున సంస్థ డైరెక్టర్, ప్రాజెక్ట్స్ (ఎఫ్ ఎసి) పి.అయూబ్ ఖాన్ ఇండియన్ చాంబర్ ఆఫ్ కామర్స్ (ఐసీసీ) చైర్మన్, కేంద్ర ఇంధన శాఖ మాజీ కార్యదర్శి అనిల్ రజ్దాన్ చేతుల మీదుగా ఈ అవార్డును అందుకున్నారు. జాతీయస్థాయిలో ఏపీఎస్పీడీసీఎల్ రెండవ ర్యాంకును సాధించడం పట్ల సంస్థ ఉద్యోగులు సిబ్బంది ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సీఎండీ సంతోష రావు మాట్లాడుతూ ఈ అవార్డు స్ఫూర్తితో సంస్థ ఉద్యోగులు, సిబ్బంది అత్యుత్తమ పనితీరు ద్వారా సంస్థ మరెన్నో అవార్డులను సాధించాలని అభిలషించారు.

## చట్ట పరిధిలో టీటీడీ ఎంప్లాయీస్

**- కో- ఆపరేటివ్ బ్యాంక్ ఎన్నికలను సక్రమంగా నిర్వహించాలి**




**తిరుపతిబ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుమల తిరుపతి దేవస్థానం ఉద్యోగుల సహకార పరపతి సంఘా నికి ఈనెల 28 వ తేదీన ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు జరిగే ఎన్నికలకు సంబదించి శిక్షణా కార్యక్రమం బుధవారం కలక్టరేట్లో జిల్లా సహకార అధికారిణి లక్ష్మి అధ్యక్షతన జరిగింది. లక్ష్మి మాట్లాడుతూ చట్ట పరిధిలో ఎన్ని కలను సక్రమంగా నిర్వహించాలని కోరారు. కార్యక్రంలో అసిస్టెంట్ రిజిస్ట్రార్ నాగభూషణం ఎన్నికలకు సంబదించిసహకారన నియమ నిబధనలను విపులముగా వివరించారు. ఎన్నికల అధికారి యం ఉమాపతి మాట్లాడుతూ ఎన్నికలు తిరుమల యఎస్ వి హైస్కూలు, తిరుప తిలోని గోవింద రాజ స్వామి హైస్కూలు నందు జరుగునని వివరించారు. కార్యక్రమంలో అసిస్టెంట్ రిజిస్ట్రార్ మద్దిపట్ల వెంకటరమణ, సహకార సిబ్బంది, పీవోలు, ఏ పీ వోలు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## టిడ్కో చైర్మన్ అజయ్ కుమార్‌కు శుభాకాంక్షలు



**పుంగనూరు, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ టిడ్కో చైర్మన్‌గా బుధవారం బాధ్యతలు స్వీకరించిన జనసేన పార్టీ వేములపాటి అజయ్‌కుమార్‌కి పలువురు శుభాకాంక్షలు తెలిపారు. విజయవాడలోని టిడ్కో పరిపాలనా భవనంలో ఎన్వీర్ ట్రస్ట్ అధినేత వేణుగోపాల్ రెడ్డి, ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి శివ కుమార్ రెడ్డి, నరేంద్ర రెడ్డి జనసేన నాయకులు పగడాల రమణ, విరూపాక్ష, చైతన్య రాయల్, నరేష్ రాయల్, భూషణ్, చరణ్, వేణుగోపాల్ రెడ్డి కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ రాబోయే రోజుల్లో మరింత ఉన్నత పదవులు అనుభవించలని కోరారు.

## రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి



**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని టాస్క్ ఫోర్స్ జిల్లా కార్యక్రమం వైద్యా ధికారి డాక్టరు హరిత అన్నారు. రామచంద్ర పురం మండలం, కుప్పం బాదూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని నేత కుప్పం వెల్నెస్ సెంటర్ ను బుధవారం ఆమె సందర్శించారు. నెత్తకుప్పంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలను ఆమె వైద్య బృందంతో కలిసి సందర్శించారు. విద్యార్థులకు ఆరోగ్య సూత్రాలను వివరించారు బాలికలకు వ్యక్తిగత పరిశుభ్రత పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలియజేశారు. గ్రామంలో వున్న గర్భవతులకు పలు వైద్య పరీక్షలు నిర్వహించారు.ేకంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పలు సంక్షేమ పథకాలను గురించి వివరించారు. గర్భవతులు, బాలింతలు ఆరోగ్యం పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలియజేశారు.చిన్నారుల ఆరోగ్యం పై సూచనలు సలహాలు ఇచ్చారు. వెల్నస్ సెంటర్ నందు పలు రికార్డ్ లును తనిఖీ చేసారు అనంతరం సచివాలయం వారిగా వైద్య సిబ్బందితో సమీక్ష చేశారు. ఈ కార్యక్రమంలో కుప్పం బాదురు పిహెచ్ సి వైద్యులు డాక్టర్ తేజస్విని, డాక్టర్ పూర్ణిమ,యస్వో నాగేంద్ర కుమార్, సూపర్ వైజర్ నరేష్ బాబు, డిపిఓ ప్రకాష్ ,ఎంపీహెచ్ ఓ ఎంవి వరప్రసాద్, సూపర్‌వైజర్ సుబ్బలక్ష్మి, ఎంఎల్ హెచ్ పిలు, ఏఎన్ఎంలు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ గురుకుల పాఠశాలలో సైన్స్ ఫెర్

**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** నాయుడుపేటలోని డా. అంబేద్కర్ గురుకుల పాఠశాల వేదికగా మూడు జిల్లాలకు సంబంధించి సైన్స్ వేర్ జరిగింది. ఈ కార్యక్రమంలో నాయుడుపేట మున్సిపల్ వైస్ చైర్మన్ 786 రఫీ, సూళ్లూరుపేట నియోజకవర్గ టిడిపి యువ నాయకులు నెలవల రాజేష్ పాల్గొన్నారు.




## రైతులు నూతన పద్ధతులు పాటితస్తే పెట్టుబడులు తగ్గించుకోవచ్చు

**- జిల్లా వ్యవసాయ అధికారి మురళీకృష్ణ**

**పుంగనూరు, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోనరాగాడపల్లి పంచాయతీలో రాగానే పల్లెలో నిర్వహించిన పొలం పిలుస్తుంది కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి మురళీకృష్ణ మాట్లాడు వ్యవసాయంలో నూతన సాంకేతిక పరిజ్ఞానం, నూతన పద్ధతులు జోడించి రైతులు పెట్టే పెట్టుబడిని తగ్గుంచుకోవాలని సూచించారు. అధిక ఎరువులు ఉపయోగిస్తే చీడ, పిడలు వసాయన్నారు. అవసరం మేరకు మందుల పిచికారీ చేయాలన్నారు రైతులు ఎప్పటికప్పుడు కొత్త విషయాలు నేర్చుకొని సాంకేతిక పరిజ్ఞానం పెంచుకోవాలన్నారు. రైతులకు పంటలకు సంబంధించి ఏ సమస్య ఉన్న అధికారులు మరియు శాస్త్రావేత్తలా సలహాలు సూచనలు పాటించాలని తెలిపారు. పకృతి వ్యవసాయం వల్ల కలిగే ప్రయోజనం గురించి తెలిపారు.అనంతరం రైతులకి డ్రోన్ ద్వారా పిచికారీ చేసి దాని వలన ఉపయోగాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏడిఏ శివకుమార్, ఏవోఫయాజ్, ఏపీ పిఎన్ఎఫ్ సిబ్బంది పిఆర్‌పి భువనేశ్వరి, ఐసిఆర్‌పి శిరీష,హార్టికల్చర్ అధికారి, సిరికల్చర్ అధికారి, పశు వైద్య అధికారి ఇతర అధికారుల, డ్రోన్ ప్రతినిధులు తేజస్విని, రైతులు, ఆర్ఎస్‌కె సిబ్బంది పాల్గొన్నారు.



## నవంబర్ 4న ఆర్డీఓ కార్యాలయం ముందు సిపిఐ నిరసన దీక్ష




**నగరి, మేజర్‌న్యూస్:** భారత కమ్యూనిస్టు పార్టీ నగరి నియోజకవర్గం శాఖ కార్యదర్శుల సమావేశం స్థానిక సిపిఐ కార్యాలయంలో బుధవారం సాయంత్రం వి వేలన్ అధ్యక్షతన జరిగింది . సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సిపిఐ చిత్తూరు జిల్లా కార్యదర్శి ఎస్ నాగరాజు మాట్లాడుతూ నగరికి సమీపంలోని సర్వేనెంబర్ 49 /1 లో తరతరాలుగా ఆవులు మేకలు వేపుకుంటూ రైతులు పంటలు పండించుకుంటూ జీవనం సాగిస్తున్న ప్రజలు ఇబ్బంది పడే విధంగా క్వారీలు నడపడం వల్ల చాలా నష్టం వస్తుందని గతంలో అధికారులు దృష్టికి తీసుకుపోవడం జరిగింది కానీ క్వారీ యజమానులు ఏ మాత్రం పట్టించుకోకుండా క్వారీలు నడుపుతున్న అధికారులు పట్టించుకోకపోవడం దురదృష్టకరమన్నారు అటు మూగజీవాలకు తరతరాలుగా కొండ ప్రాంతంలో గుట్ట ప్రాంతాల్లో వస్తున్నటువంటి వర్షపు నీళ్ళ వలన రైతులు పంటలు పట్టించుకుంటున్నారని క్వారీలు వలన పూర్తిగా ఎండిపోయి నోరులేని మూగజీవాలకు ఇబ్బంది కలిగే ప్రమాదం ఉంది అలాగే చుట్టుపక్కన ఉన్నటువంటి గ్రామాల్లో ఈ క్వారీ పనుల వలన కాలుష్యం ఎక్కువై గ్రామాలు సైతం కాలుష్యంతో ఇబ్బందులు గురై రోగాలు వచ్చే అవకాశం కూడా ఉందన్నారు అలాగే క్వారీల్లో బ్లాస్టింగ్ చేసేటప్పుడు తారు రోడ్లో గ్రామాలకు వెళుతున్న ప్రజలు, విద్యార్థులు జీవాలు వెళ్లడానికి భయపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు .ఈ విషయంపై క్వారీలు రద్దు చేయాలని జిల్లా కలెక్టర్ గారికి నగరి గ్రీవెన్స్ సందర్భంగా వినతి పత్రం కూడా సమర్పించడం జరిగింది. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ గారు జోక్యం చేసుకొని సంబంధిత అధికారులు క్వారీలను పరిశీలించి వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు లేని పక్షంలోనవంబర్ 4 న నగిరి ఆర్డీవో కార్యాలయం ముందు సిపిఐ ఆధ్వర్యంలో నిరసన దీక్ష చేపడుతున్నామని హెచ్చరించారు. ఈ సమావేశంలో నగిరి పట్టణ కార్యదర్శి వి.వ్యాలన్, నగిరి సిపిఐ పట్టణ కార్యవర్గ సభ్యులు ఎస్ షబ్బీర్ భాష, ఎన్ విజయ్ కుమార్, ఎన్ .శేఖర్, ఏఐటీయూసీ పట్టణ నాయకులు చందామర్రై, టీ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ సహాయాన్ని ప్రతి రైతు అందిపుచ్చుకోవాలి...

గుడిపల్లి, మేజర్ న్యూస్: మండలంలో కనమనపల్లి, గుండ్ల సాగరం రైతు సేవా కేంద్రముల పరిధిలో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇందులో అవసరం అయినా ప్రతి ఒక్క రైతు కూడా రాయతీ ద్వారా డ్రిప్పులు మరియు స్ప్రింకలర్స్ తీసుకోవాలని, మల్చింగ్, కూరగాయలకు పందిర్లు, ఫారం పాండులు, మినీ ట్రాక్టర్స్, తైవాన్ స్ప్రేయర్లు, పాలి హౌసులు, అరటి ఇతర కూరగాయలు నాటుకున్నందుకు గాను ప్రభుత్వం నుంచి రాయితీలు ఉన్నాయని వాటన్నిటినీ అవసరమైన రైతులు వినియోగించుకోవాలని ఉద్యాన అధికారిణి వింధ్య తెలిపారు, అనుబంధ శాఖల అధికారులు, రైతులతో కలసి పొలాలను సందర్శించి పంటలలో అనుసరించవలసిన నూతన ఆధునిక పద్ధతులు, తక్కువ పెట్టుబడితో నాణ్యమైన అధిక దిగుబడిన పొందే పద్ధతులు, సేంద్రియ వ్యవసాయం,ప్రకృతి వ్యవసాయం, పెట్టుబడి లేని ప్రకృతి వ్యవసాయం, మల్బరి సాగును ప్రోత్సహించాలని వ్యవసాయ అధికారి నాగరాజు తెలియజేసారు. గొర్రెలు మేకలు,పొట్టేలకు డి వార్మింగ్ అందరూ చేయించుకోవాలని పశుసంవర్ధక సహాయకులు రైతులకు తెలియజేశారు. అలాగే రైతులతో చర్చ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మరియు అనుబంధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, రైతులు హాజరు కావడం జరిగింది.



## ఉపాధి హామీ పథకాన్ని సద్వినియోగం చేసుకోండి

**యాదమరి, మేజర్‌న్యూస్:** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో వేణు అన్నారు. బుధవారం జోడి చింతల సింధియా సుచి స్వచ్ఛంద సేవా సంస్థ అధినేతలు పాల్ విజయ్ కుమార్ గ్లోరీ విజయ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకం పై అవగాహన కార్యక్రమానికి యాదమరి ఎంపీడీవో వేణు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి కుటుంబంలో ఉపాధి హామీ పథకం పనులకు వెళ్లి కుటుంబ ఆదాయ ఉత్పత్తిని పెంపొందించుకోవాలన్నారు అదేవిధంగా ఏపీవో బాల మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం పై క్లుప్తంగా వివరించారు వ్యవసాయ అనుబంధ పనులు కొత్త లీడర్ కాలువ తవ్వకం .కొత్త పంట కాల్వల తవ్వకం. పొలం గట్లపై మొక్కల పెంపకం. రైతుల భూముల్లో సేదపు నీటి పంటల ఫారం ఫౌండ్ నిర్మాణం. వ్యక్తిగత భూముల్లో భూమి అభివృద్ధి పనులు. వ్యక్తిగత భూముల్లో బెంచ్ టెర్రి సింగ్ తవ్వకం. పండ్ల తోటల్లో భూసార సంరక్షణ కండకాలు తవ్వడం. రైతు పొలాల్లో గడ్డి పెంపకం. పశువుల షెడ్ల నిర్మాణం కోళ్ల ఫారం నిర్మాణం. పట్టుపురుగులు షెడ్డు పట్టుపురుగుల షెడ్డు టైపు పలు ఉపాధి కార్యక్రమం పై 25 గ్రామ ప్రజలకు సుమారు 80 మందికి అర్థమయ్యే విధంగా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సింధియా ఫీల్డ్ ఆఫీసర్ పాల్ విజయ్ కుమార్ సుచి ప్రోగ్రాం డైరెక్టర్ గ్లోరీ, విజయ కుమార్ సింధియా సిబ్బంది ధనలక్ష్మి, వరదరాజులు, జాన్సన్, జాకప్, సుచి సిబ్బంది డి చిన్నయ్య, ఎం ఎస్ మని మహిళలు పాల్గొన్నారు.



## రాష్ట్ర స్థాయి హాకీ పోటీలకు ఎంపికైన కుప్పం విద్యార్థి



**కుప్పం, మేజర్‌న్యూస్:** జిల్లా స్థాయి 2024 అక్టోబర్ 22 వ తేదీన చంద్రగిరిలో జరిగిన హాకీ క్రీడలలో కుప్పం నారాయణ పాఠశాల విద్యార్థిని రాష్ట్ర స్థాయికి ఎంపికైనట్లు వారు తెలిపారు. ఇందులో ఎనిమిదో తరగతి చదువుతున్న నవనీత అనే విద్యార్థి అండర్-14 విభాగంలో రాష్ట్రస్థాయి హాకీ క్రీడలకు ఎంపికైనట్లు పిఇటీ విజయ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఎంపికైన విద్యార్థినిని నారాయణ పాఠశాల డీజీఎం కొండలరావు, చిత్తూరు జిల్లా నారాయణ పాఠశాల ఏజీఎం పణికుమార్, ఆర్ ఐ ప్రసాద్, పాఠశాల ప్రిన్సిపాల్ విజయ్ కుమార్, జోనల్ కో ఆర్డినేటర్ శ్రీకాంత్ లుఅభినందించారు.ఈ కార్యక్రమంలో కాలేజ్ ఏజీఎం బాలకృష్ణ, వైస్ ప్రిన్సపాల్ లక్ష్మన్, ఎ.ఓ నరేష్, ఎడి ప్రదీప్ కుమార్, ఉపాధ్యాయ బృందం పాల్గోన్నారు.

## శ్రీ మునిశ్వర స్వామి ఆలయంలో వైభవంగా పూజలు



**నగరి, మేజర్‌న్యూస్:** పట్టణ పరిధిలో బస్టాండ్ సమీపాన గల పురాతన మునీశ్వరాలయంలో బుధవారం వైభవంగా పూజలు జరిగాయి. నగరి పట్టణ దాతల, పరిసర గ్రామ భక్తాదులు వారి సహకారంతో ఆలయం నిర్మాణ పనులు సర వేగంగా జరుగుచుతున్నాయి ఒక పక్కన ఆలయ పనులు జరుగుతుండగా మరియొక వైపు పూజా కార్యక్రమాలు నిర్విరామముగా జరుగుచున్నాయి అతి త్వరలోనే కుంభాభిషేక కార్యక్రమ ఏర్పాటు జరుగునని నేడు జరిగిన సేవా కమిటీ సభ్యుల సమావేశంలో సభ్యులు వెల్లడించారు. నిర్మాణంలో భాగంగా గ్రిల్స్ పనులు పెయింట్ పనులు కిటికీ తలుపులు పనులు చేయుటకు దాతలు తమ వంతు సహకారం అందించగలమని సేవా సభ్యులకు తెలిపారు. శుక్రవారం ఆదివారం శ్రీ మునీశ్వర స్వామి ఆలయానికి అధిక సంఖ్యలో భక్తులు విచ్చేసి మొక్కులు తీర్చుకుంటున్నారని, వారికి అన్ని వసతులు ఇప్పటికే కల్పించడం జరిగిందని నిర్వాహకులు తెలిపారు.

## వైకాపా నేత శేఖర్ తల్లికి నివాళులు



**నగరి, మేజర్‌న్యూస్:** రూరల్ మండలం నగరాజుకుప్పం గ్రామం వైఎస్ఆర్సిపి పార్టీ నాయకుడు శేఖర్ తల్లి ఆకస్మిక మృతి చెందడంతో ఇంటి నందు బుదవారం భౌతిక కాయాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ మంత్రి ఆర్కే రోజా సోదరులు వై. రాంప్రసాద్ రెడ్డి, ఈ కార్యక్రమంలో మండలం వైఎస్ఆర్సిపి కుటుంబ సభ్యుల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా చేయండి

**- విద్యుత్ శాఖ ఎస్ ఇ ఇస్మాయిల్**

పెనుమూరు, మేజర్‌న్యూస్: మండలంలోని విద్యుత్ వినియోగదారులకు, రైతులకు ఎలాంటి అంతరాయములు లేకుండా విద్యుత్ సరఫరా చేయలని విద్యుత్ శాఖ చిత్తూరు సూపరింటెండింగ్ ఇంజనీర్ ఇస్మాయిల్ అహ్మద్ ఆదేశించారు. బుధవారం ఆయన పెనుమూరు విద్యుత్ కార్యాలయాన్ని సెక్షన్ ఆఫీసును తనిఖీ చేశారు.ఈసందర్భంగా అయన మాట్లాడుతూ రైతులకు పగటి పూట విద్యుత్ సరఫరా నిరతరాయంగా చేయలని, లైన్ ల నిర్వహణ సక్రమంగా చేపట్టాలన్నారు. రైతులకు, వినియోగదారులకు విద్యుత్ సేవలలో జాప్యం చేయరాదన్నారు. వినియోగదారుల వద్ద బకాయిల వసువుళ్లను పూర్తిచేయలన్నారు. అనంతరం మండలం లోని ఎన్టీఆర్ జలాశయం వద్ద విద్యుత్ లైన్‌ల మార్పు చేయడం పై పరిశీలించారు. పెనుమూరు సబ్ స్టేషన్‌ను పరిశీలించి రికార్డ్స్ తనిఖీ చేశారు. అలాగే సెక్షన్ ఆఫీస్‌లో రికార్డ్స్‌ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యుత్ శాఖ ఏఈపి. తులసీ ప్రసాద్, లైన్ ఇన్స్పెక్టర్స్ ప్రభాకర్ రెడ్డి, పద్మనాభనాయుడు, రాజేంద్రన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## కావలి వారి పల్లిలో పొలం పిలుస్తుంది



**పాకాల, మేజర్‌న్యూస్:** పాకాల మండలం, కావాలి వారి పల్లి పంచాయతీలోని బుధవారం పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయానికి సంబంధించిన పంటలపై రైతులకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ ఆఫీసర్ పుష్పావతి, వెటర్నరీ డాక్టర్ మోహన్ కుమారి, చంద్రగిరి నియోజకవర్గ మహిళా నాయకురాలు కృష్ణ నేను సావిత్రి ప్రభాకర్నాయుడు, సర్పంచి చంగాల్ రాయలు, వార్డ్ మెంబర్లు విజయ, జగదీష్, ప్రభావతి, సాంబయ్య, రైతులు మునుస్వామి తదితరులు పాల్గొన్నారు.

## వాహనాలను తనిఖీ చేసిన సిఐ శ్రీనివాసులు

పుంగనూరు, మేజర్ న్యూస్: పట్టణ పరిధిలోని బైపాస్ రోడ్ లో సీఐ శ్రీనివాసులు తమ సిబ్బందితో కలిసి వాహనాలనుబుధవారంతనిఖీలు చేశారు సరైన పత్రాలు లేని పలు వాహనాలకు జరిమానా విధించారు. వాహనదారులు లైసెన్సు తప్పనిసరిగా ఉంచుకోవాలని, వాహన డ్రైవర్లు విధిగా యూనిఫామ్ ధరించాలని ఆదేసించారు.

# రక్తదానం శిబిరంలో పాల్గొన్న ఎమ్మెల్యే పాశం

**గూడూరు, మేజర్‌న్యూస్ :** పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ 45 వ జన్మదిన వేడుకలు గూడూరు పట్టణంలోని సి ఆర్ రెడ్డి కళ్యాణమండపం లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభాస్ జన్మదిన వేడుకల్లో భాగంగా 1080 మందితో రక్తదానం నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా 300 మందికి నిరు పేదల కుటుంబాలకు దుప్పట్లు పంపిణీ చేశారు. 100 కేజీల కేక్ కట్ చేసిన గూడూరు ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ మాట్లాడుతూ గూడూరు లోనే ఎవ్వరూ నిర్వహించని విధంగా రక్తదానం వెయ్యి మందితో చేయడం, వెయ్యి మందికి అన్నదానంచేయడం పై అభినందించారు. ప్రభాస్ ఫ్యాన్స్ అసోసియేషన్ (యోగి) శ్రీనివాసులు రాజు కు దక్కిందని ఎమ్మెల్యే అభినందించారు. డాక్టర్ రోహిణి మాట్లాడుతూ అన్ని దానాల్లో కల్లా రక్తదానం చాలా గొప్పది గర్భిణీ స్త్రీలకు ప్రసవ సమయంలో ఎంతో మందికి ఉపయోగపడుతుందని తెలియజేశారు. శ్రీనివాస్ రాజు (యోగి) అభినందిస్తూ ఇలాంటి రక్తదానంలో యువత ముందు రావాలి అని అభినందిస్తూ ప్రభాస్ పుట్టినరోజు కార్యక్రమంలోనే కాకుండా ఆరు నెలలకి ఒకసారి యువత రక్తదానం చేయాలని ఆమె కోరారు.



నోవా బ్లడ్ బ్యాంక్ ఫౌండర్ మోపూరు భాస్కర్ నాయుడు ఆధ్వర్యంలో భారీ స్థాయిలో పట్టణంలో ఎన్నడు జరగని విధంగా ఇంతమంది రక్తదానం చేయడం ఇదే మొట్ట మొదటిసారిగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వి ఎస్ ఆర్ స్కూల్ కరస్పాండెంట్ బాలకృష్ణ రాజు, పడియాల శ్రీహరి, ఉదయ్ భాస్కర్(బుల్లెట్ బాబు), కోర్టు సెంటరు కృష్ణ , శ్రీహరి ( జెమిని), మనోజ్, రవి, కల్లు, పలువురు అభిమానులు, ఫ్యాన్స్ పాల్గొన్నారు.



## స్పందన అర్జీలో భూ సమస్య తనిఖీ చేసిన ఆర్డిఓ

**ఎస్ఆర్ పురం, మేజర్ న్యూస్:** స్పందన లో తమ భూమిని ఆన్లైన్లో నమోదు చేయాలని రామకృష్ణాపురం గ్రామానికి చెందిన రైతు ఇచ్చిన అర్జీ పరిశీలనలో భాగంగా బుధవారం చిత్తూరు ఆర్డీవో శ్రీనివాసులు రామకృష్ణాపురం వచ్చారు. రైతు పొలం వద్దకు వచ్చి అర్జీ దారుని అడిగి సమస్య విన్నారు. రెవెన్యూ రికార్డులను పరిశీలించారు. ఈ పొలం అర్జీ దారి తాత పేరుతో ఉండడం, ఆన్లైన్లో ఈ నంబరు లేకపోవడంతో భూమికి సాగు చేస్తున్న రైతులను విచారించారు. వివరాలను తెలుసుకొన్నారు. ఈ భూములను ప్రస్తుతం అనుభవిస్తున్న వారి పేరుతో చట్ట ప్రకారం ఆన్లైన్లో నమోదు చేయాలని తాసిల్దార్ లోకనాథపిళ్ళై కి సూచించారు. అలాగే డి ఆర్ డి ఓ అధికారులు జాతీయ హైవే రోడ్డు అధికారులు తాసిల్దార్ రెవెన్యూ సిబ్బందితో కలిసి చిత్తూరు - తచూర్ రోడ్డు ఏర్పాటు భూ సేకరణ కోసం దాదాపు 35 మంది రైతులతో చర్చించారు.

## లక్ష్మణ్, రాధా, మృతదేహాలకు నివాళులు

**కార్వేటినగరం, మేజర్ న్యూస్:** కార్వేటి నగరం గ్రామపంచాయతీ బిసి కాలనీ. చెందిన శ్రీనివాసులు కుమారుడు కోడూరు వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన లక్ష్మణ్, దివిటి వీధికి చెందిన రాధా అనారోగ్యంతో మృతి చెందడంతో వారి మృతదేహాలకు గంగాధర్ నెల్లూరు నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ మరియు రాయల దక్షిణ కోస్తా జాయింట్ పార్లమెంటరీ కమిటీ సభ్యులు డాక్టర్ యుగంధర్ పొన్న పూలమాలేసి నివాళులర్పించారు. వారి కుటుంబాన్ని ఓదార్చారు. కార్యక్రమంలో జనసేన నాయకులు టౌన్ కమిటీ అధ్యక్షులు రాజేష్, జిల్లా సంయుక్త కార్యదర్శి రాఘవ, టౌన్ కమిటీ ఉపాధ్యక్షులు సూర్య నరసింహులు, మండల బూత్ కన్వీనర్ సురేష్ రెడ్డి, మండల కార్యదర్శి రూపేష్ తదితరులు పాల్గొన్నారు.



## జాబ్ మేళాలో 21 మందికి ఉద్యోగ అవకాశాలు



**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** కార్వేటి నగరంలో ఉన్న రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఐటీఐలో జరిగిన జాబ్ మేళాలో 51 మంది జాబ్ మేళా ఇంటర్ హాజరు కాగా దీనిలో నైపుణ్యాన్ని బట్టి 21 మందిని ఎంపిక చేసినట్లు అయితే ప్రిన్సిపాల్ గణేష్ తెలిపారు. ఈ జాబ్ మేళాలో చైతన్య, లోకేష్, సిసింద్రీ, ధనంజయ తదితరులు పాల్గొన్నారు.

## టపాసులు దుకాణాల ఏర్పాటుకు స్థలం పరిశీలన

**పుంగనూరు, మేజర్‌న్యూస్:** పట్టణంలో టపాకాయ దుకాణాలు అధికారులు స్థలాన్ని పరిశీలించారు. మున్సిపల్ కమిషనర్ మధుసూదన్ రెడ్డి, తహాశీల్దార్ రాము, అగ్నిమాపక అధికారి సుబ్బరాజు, ఏఎస్ఐ దామోదరం సంయుక్తంగా కలిసి బుధవారం పట్టణంలోని బీఎంఎస్ క్లబ్ మైదానాన్ని పరిశీలించారు. చుట్టూ గృహాలు, షాపులు ఉండడంతో దుకాణాల ఏర్పాటుకు అనుకూలంగా ఉండదని అధికారులు భావించారు. మరోచోట స్థలాన్ని పరిశీలిస్తామని చెప్పారు.

## రీ సర్వే గ్రామ సభలను సద్వినియోగం చేసుకోవాలి



**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** మండలంలో జరుగుతున్న రీ సర్వే గ్రామ సభలను సద్వినియోగం చేసుకోవాలని రీ సర్వే డిప్యూటీ తహసిల్దారు కోమల కోరారు. బుధవారం మండలం లోని తెట్టుగుంట పల్లెలో రీ సర్వే గ్రామ సభ జరిగింది. సమావేశంలో రీ సర్వే డిప్యూటీ తహసిల్దారు మాట్లాడుతూ రైతులు తమకు ఎదురవుతున్న భూ సమస్యలను గ్రామ సభలో తెలియజేయాలని కోరారు. గ్రామ సభలకు రైతులు సహకరించాలని తెలియజేశారు. కార్యక్రమంలో మండల రెవెన్యూ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## భూ సమస్యలు పరిష్కారానికే రీసర్వే గ్రామ సభలు



**తొట్టంబేడు, మేజర్‌న్యూస్:** భూ సమస్యలు పరిష్కారానికే రీసర్వే గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు తహసీల్దారు మధుసూదనరావు తెలిపారు. రాంబట్లపల్లెలో బుధవారం రీ సర్వే గ్రామ సభ నిర్వహించారు. ఉదయం 10 నుంచి సాయంత్రం 4గంటల వరకు ఈ సభ జరిగింది. ఈ సందర్భంగా రాంబట్లపల్లె పరిధిలో గల భూ సమస్యలు గురించి అధికారులకు స్థానికులు వినతులు సమర్పించారు. ఈ గ్రామ సభలో మొత్తం 38 ఫిర్యాదులు వచ్చాయి. ఈ సందర్భంగా తహసీల్దారు మధుసూదనరావు మాట్లాడుతూ భూ సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుందన్నారు. రైతులు ఈ అవకాశం వినియోగించుకోవాలని తహసీల్దారు మధుసూదనరావు కోరారు. ఈ గ్రామ సభలో డిప్యూటి ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వే రాఘవయ్య, మండల సర్వేయర్ హరినాథ్, కాసరం గ్రామ రెవెన్యూ అధికారి బాలాజీ, సచివాలయ సర్వేయర్లు రాఘవ, విజయ్, లోకేష్. సుకన్య. శ్రీ నవకోటి. అంజలి. సూర్య. కమ్యూన్యూటీ సర్వేయర్ సత్యనారాయణ. సర్పంచ్ మునెమ్మ. మేటి రైతులు శంకరయ్య. భాస్కర్ నాయుడు. గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్‌కు విరాళం

**తిరుపతి రూరల్, మేజర్‌న్యూస్:** సమగ్ర శిక్ష ఆంధ్రప్రదేశ్ తరపున నడపబడుతున్న నేతాజీ సుభాష్ చంద్రబోస్ అవాసియా విద్యాలయ వసతి గృహములను నిర్వహిస్తున్న స్వచ్ఛంద సంస్థల తరపున సీఎం రిలీఫ్ ఫండ్ కి 1,10,000 రూపాయలను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రివర్యులు నారా లోకేష్ చేతుల మీదగా అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రియల్ స్వచ్ఛంద సంస్థ, ప్రధాన కార్యదర్శి సాకం కృష్ణమూర్తి, రఘుబాబు, గుంటూరు రాజబాబు, అనకాపల్లి మంగపతి రావు, విశాఖపట్నం వారు పాల్గొన్నారు.



# పల్లె పండుగతో అభివృద్ధి మెండుగా

**పంచాయతీ వారోత్సవాలు... సంక్షేమ బాటకు వాస్తవ రూపం**

**వాడవాడలా పనులు ప్రారంభాలకు శ్రీకారం**

**ఎన్నికలవేళ ఇచ్చిన హామీలకు నేడు కార్యరూపం**

**కోట్ల రూపాయలతో గ్రామాలలో మౌలిక వసతుల కల్పన**

**పల్లె పండుగ కార్యక్రమంలో ఎమ్మెల్యే పులివర్తి నాని**



**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** వైసీపీ చీకటి పాలనతో చితికిపోయిన గ్రామాలలో పల్లె పండుగతో అభివృద్ధి మెండుగా నిర్వహించటానికి కృషి చేస్తున్నమని చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని అన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న పల్లె పండుగ పంచాయతీ వారోత్సవాలలో భాగంగా రామచంద్రపురం మండలం, మిట్ట కండ్రిగ, కొత్త కండ్రిగ, కుప్పంబాదూరు, రాయల చెరువు పేట, సికాలేపల్లి, నెత్తకుప్పం, కొత్తవేపకుప్పం, అనుప్పల్లి, బొప్పరాజుపల్లి గ్రామాలలో సిసి రోడ్లు, డ్రైనేజ్ కాలువలతో పాటు పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఎమ్మెల్యే నాని బుధవారం ప్రారంభోత్సవాలు చేశారు. ముందుగా రాయల చెరువుకు దిగువ భాగాన పూజలందుకుంటున్న భవాని జలకంఠేశ్వర ఆలయంలో మండల నాయకులతో కలిసి ఎమ్మెల్యే పూజలు చేశారు. స్వామి వారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం మిట్ట కండ్రిగ గ్రామానికి చేరుకున్నారు. యువత పెద్ద ఎత్తున బాణాసంచా పేల్చుతూ జయ జయ నినాదాలతో తమ అభిమాన నాయకుడైన నానికి ఘన స్వాగతం పలికారు. మహిళలు కర్పూర నీరాజనాలతో దిష్టి తీసి గ్రామాలలోకి ఆహ్వానించారు. నాయకులు శాలువాలు కప్పి, గజమాలలు వేసి, పుష్పగుచ్చాలు అందించి ఘనంగా స్వాగతించారు. అంకాల పరమేశ్వరి ఆలయంలో ప్రత్యేక పూజలు,చేసి వీర తిలకం దిద్దారు. దళిత వాడలలో తిష్ట వేసి ఉన్న సమస్యలను పల్లె ప్రజలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకు వచ్చారు. గ్రామస్తుల కోరిక మేరకు పలు సమస్యలను పరిశీలించారు. సీసీ డ్రైనేజ్ కాలువలకు భూమి పూజ చేశారు. ప్రతి గ్రామంలోనూ పేరుపేరునా నాయకుల పలకరించి యోగక్షేమాల విచారించారు. ఏర్పాటు చేసిన సభలలో ఆయన మాట్లాడుతూ పంచాయితీ వారోత్సవాలతో సంక్షేమ బాటకు వాస్తవ కార్యరూపం కల్పిస్తున్నట్లు చెప్పారు. కేంద్ర ప్రభుత్వం కోట్లాది రూపాయలు గ్రామాల అభివృద్ధి కోసం పంచాయతీలకు నిధులు అందించిన వాటిని గత వైసిపి ప్రభుత్వం పక్కదారి పట్టించిందని తెలిపారు. గత దుర్మార్గపు ప్రభుత్వం గ్రామాల అభివృద్ధిని పూర్తిగా పట్టించుకోకపోవడంతో పలు సమస్యలు ఏర్పడ్డాయని చెప్పారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎంతో దూర దృష్టితో గ్రామాల అభివృద్ధిని పరుగులు పెట్టించటానికి ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కు పంచాయతీరాజ్ శాఖను అప్పగించారని తెలియజేశారు. గ్రామాల అభివృద్ధి రాష్ట్ర అభివృద్ధిగా గుర్తించిన పవన్ కళ్యాణ్ పంచాయితీలకు జీవం పోస్తూ పెద్ద మొత్తంలో నిధులు కేటాయించారన్నారు. ముఖ్యంగా గ్రామాలలో వీధిలైట్లు, తాగునీరు, డ్రైనేజ్ కాలువలు, స్మశానం, కమ్యూనిటీ హాల్, బస్ సౌకర్యం కల్పించాలని అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు.

**ఎన్నికలవేళ హామీలకు కార్యరూపం...** ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కార్యరూపం ఇచ్చి అమలు చేయటానికి వడివడిగా అడుగులు వేస్తున్నారని ఎమ్మెల్యే పులివర్తి నాని తెలిపారు. ఎన్నికల సమయంలో ప్రకటించినట్లుగా 4 వేల రూపాయల పింఛన్ పంపిణీ, మెగా డీఎస్సీ పై సంతకం, లాండ్ టైటిల్ యాక్ట్ రద్దు, దీపావళి నుండి ప్రతి ఇంటికి మూడు సిలిండర్లు ఉచితం వంటి సూపర్ సిక్స్ పథకాల అమలకు శ్రీకారం చుట్టినట్లు చెప్పారు. తాను మీ అందరి వాడని, మీరు చూపిన అభిమానంతో గెలిచానని మీ సమస్యల పరిష్కారానికి అన్నివేళలలో సిద్ధంగా ఉంటానన్నారు. మీకు ఏ సమస్య వచ్చిన స్థానిక నాయకుల ద్వారా నా దృష్టికి తీసుకు వస్తే అధికారులతో మాట్లాడి పరిస్కరిస్తానన్నారు. ఎన్డీఏ కూటమి పాలన పారదర్శకంగా సాగుతున్నదని నెమ్మది నెమ్మదిగా రాష్ట్రం అభివృద్ధి వైపు అడుగులు వేస్తున్నదన్నారు. కోట్ల రూపాయల మౌలిక వసతుల పనులకు ప్రారంభోత్స వాలు చేశారు. మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు తిరుమల రెడ్డి, చిత్తూరు జిల్లా తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి చినబాబు, మండల తెలుగుదేశం పార్టీ మాజీ ఎంపీపీ కేసులు నాయుడు, మాజీ ఎంపీపీ బిందుమాధవి, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు జనార్ధన్ చౌదరి, నరసింహారెడ్డి, ఉమాపతి నాయుడు, కొరహరి ప్రసాద్‌నాయుడు, సురేంద్రనాయుడు, మధు సూదన్ రెడ్డి, జీవరత్నం యాదవ్, మాజీ జడ్పిటిసి గౌరీ బాబు యాదవ్, జగన్ రాయల్, కోటేశ్వర్ రెడ్డి, చిరంజీవి రెడ్డి, జవ్వాది ప్రకాష్ యాదవ్, ప్రసాద్‌రెడ్డి, వెంకటేష్ నాయుడు, విజయ్‌కుమార్ రెడ్డి, వెంకటేష్ రెడ్డి, దేవరజులు రాయల్, రూపురాయల్, రమణారెడ్డి, కేశవరెడ్డి, ప్రభాకర్ నాయుడు, జనార్ధన్ నాయుడు, జనసేన నాయకులు సంజీవ హరి, సిద్దయ్య యాదవ్, సోమురాయల్, కుమార్ రెడ్డి, మునిరత్న నాయుడు, పునసుందరి, సోమశేఖర్ శెట్టి, నరసింహారెడ్డి, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కృష్ణాపురం సర్పంచ్ నిర్లక్ష్యం... గ్రామస్తులకు శాపం

**తాగు నీరు రోడ్డు పాలు**

**మోటారు బిగించి నెల గడిచిన పైపులు బిగించని వైనం**

**రోడ్డుపై వృథాగా పోతున్న తాగునీరు**

**సర్పంచ్‌పై చర్యలు తీసుకోవాలని కొమ్మరమడుగు గ్రామస్తులు డిమాండ్**

**పైప్‌లైన్ వేసి నీటి సరఫరా చేయాలని గ్రామస్తులు డిమాండ్**

**వి.కోట, మేజర్‌న్యూస్:** చిత్తూరు జిల్లా వి.కోట మండలం కృష్ణాపురం సర్పంచ్ నిర్లక్ష్యానికి గ్రామస్తులు అవస్థలు పడుతున్న సంఘటన చోటుచేసుకుంది. వివరాల్లోకెళ్తే..కొమ్మరమడుగు గ్రామంలో దాహార్తి తీర్చేందుకు ప్రస్తుత ప్రభుత్వం బోరుబావి మంజూరు చేసి బోరు తవ్వించింది.నీళ్లు సమృద్ధిగా పడ్డాయ. బోరు మోటారు బిగించి నెల గడుస్తోంది.పైప్ లైన్ వేసి తాగునీటి సరఫరా అందించాల్సిన సర్పంచ్ పట్టించుకోలేదు. దీంతో ఆరుబయట మోటారు ఏత్తి నీళ్లు పట్టుకుంటున్నారు. ఇళ్ల నుంచి బోరు వద్దకు వచ్చి బిందెలతో నీళ్లు పట్టుకొని పోలేక పోతున్నామని మహిళలు చెబుతున్నారు. నీరు వృథాగా రోడ్డు పాలవుతున్నాయని గ్రామస్తులు వాపోతున్నారు. ప్రజలకు తాగునీరు అందించాల్సిన సర్పంచ్ నిర్లక్ష్యం తమకు ఈ పరిస్థితి ఆవరించిందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పైప్ లైన్ వేయకుండా నెల రోజులు పాటు గ్రామస్తుల జీవితాలతో ఆడుకుంటున్న సర్పంచ్‌పై కఠిన చర్యలు తీసుకొని, ప్రభుత్వం వెంటనే పైపులైను వేసి గ్రామస్తులకు త్రాగునీటి సరఫరా చేయాలని వారు కోరుతున్నారు.



# అంగన్‌వాడీ కేంద్రం కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** అంగన్వాడీ కేంద్రాలలో పిల్లలకు ఆట పాటలతో విద్యా, ఆరోగ్యం పర్యవేక్షణ ఎంతో అవసరం అని, అంగన్వాడి కేంద్ర పరిధిలోని ప్రీ స్కూలింగ్ బాల బాలికలకు, బాలింతల వారి సంక్షేమం సంబంధిత అంగన్వాడీ కార్యకర్తలు, స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారులదే అని అప్రమత్తంగా జాగ్రత్తగా వారిని చూసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్ అన్నారు. బుధవారం మధ్యాహ్నం వెంకటగిరి పట్టణం పరిధిలోని చెవిరెడ్డి పల్లి- 2, మల్లమ్మ గుడివీధిలోని అంగన్వాడి కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేసి పిల్లలందరికీ మెనూ ప్రకారం ఆహారం అందిస్తున్నారా అని ఆరా తీశారు. అంగన్వాడీ ప్రాజెక్ట్ ఆఫీసర్, అంగన్వాడి కార్యకర్త వివరాలు తెలుపుతూ సదరు కేంద్రంలో 15 మంది పిల్లలు ఉన్నారని, 9మంది బాలింతలు ఉన్నారని పోషకాహారం సంపూర్ణ పోషణ అభియాన్ కింద అందించడం జరుగుతోందని తెలిపారు. పిల్లలకు పాలు పౌష్టికాహారాలు గుడ్లు అందిస్తున్నరా అని కలెక్టర్ ఆరా తీశారు. కలెక్టర్ పిల్లలను ఆప్యాయంగా పలకరిస్తూ పిల్లలతో సంఖ్యలపై అవగాహన ఉన్న వారు బోర్డుపై రాయమనగా వారు ఎంతో చురుకుగా బోర్డుపై వివరాలను సక్రమంగా రాయగలిగారు. కలెక్టర్ పిల్లలను అభినందించి వారిని మంచిగా ఆరోగ్యంగా ఉన్నతంగా ఎదగాలని ఆశీర్వదించారు. అనంతరం కలెక్టర్ వంటగదిని తనిఖీ చేసారు. పిల్లలకు అంగన్వాడి కేంద్రంలో ఆటసామాగ్రి సక్రమంగా వినియోగించాలని సూచిస్తూ ప్రాంగణంలో ఆడుకునే విధంగా మట్టి తోలించాలని తహసీల్దార్‌కు కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి తాసిల్దార్ రాంబాబు, ఎంఈఓ వెంకటేశ్వర్లు, ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారిని శంషాద్, ఎంపీడీవో కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# పేదవాడి ఆకలి తీర్చడమే మా లక్ష్యం...కురుగొండ్ల రామకృష్ణ

**అన్న క్యాంటీన్ ప్రారంభించిన కలెక్టర్ వెంకటేశ్వర్**



**వెంకటగిరి, మేజర్‌న్యూస్:** పట్టెడన్నం కోసం పేదవాడు ఏళ్ల తరబడి ఎదురు చూడాల్సిన పరిస్థితి వస్తుందని కలలో కూడా ఊహించలేదని ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ అన్నారు. బుధవారం పట్టణం లోని పాత ఎమ్మార్వో ఆఫీసు సెంటర్ వద్ద కలెక్టర్ వెంకటేశ్వర్ తో కలిసి ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ అన్నా క్యాంటీన్ ప్రారంభించారు. కలెక్టర్, ఎమ్మెల్యే ఇద్దరూ క్యాంటీన్ లోనే అల్పాహారం రుచి చూసి పెద్ద పెద్ద రెస్టారెంట్‌లకు ఏ మాత్రం అన్నా క్యాంటీన్ తీసిపోదని కురుగొండ్ల పేర్కొన్నారు. అనంతరం మీడియాతో కురుగొండ్ల మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి పాలనలో సామాన్యుడు ఎన్నో కష్టాలు పడ్డారని, పేదవాడి ఆకలి తీర్చడంకోసం చంద్రబాబు నాయుడు ఏర్పాటు చేసిన అన్నా క్యాంటీన్‌లను నిర్దాక్షిణ్యంగా మూసి రాక్షసానందం పొందాడని కురుగొండ్ల పేర్కొన్నారు. జగన్మోహన్ రెడ్డి అన్నా క్యాంటీన్‌లను మూసేసినా నా సొంత నిధులతో సుమారు 400రోజుల పాటు పేద వాడికి కడుపునిండా అన్నం పెట్టానని కురుగొండ్ల తెలిపారు. పేద ప్రజలకు కడుపు నిండా అన్నం పెట్టడం వల్ల మనసులో తెలియని అనుబూతి కలిగేది అని కురుగొండ్ల అన్నారు. ఇకపై వెంకటగిరిలో ఆకలి కేకలు ఉండవని, రెస్టారెంట్‌లకు దీటుగా అన్నా క్యాంటీన్‌లో 5 రూపాయలకే నాణ్యమైన భోజనం అందిస్తామని కురుగొండ్ల రామకృష్ణ తెలిపారు. అన్నా క్యాంటీన్ ద్వారా ఎవరైనా అన్నదానం చేయాలనుకుంటే రెండు రోజులు ముందుగా సమాచారం ఇస్తే వారికి అవకాశం ఇస్తామని ఎమ్మెల్యే కురుగొండ్ల తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎస్ వెంకటేశ్వర్... టిడిపి నాయకులు బీరం రాజేశ్వరరావు, పులుకొల్లు రాజేశ్వరరావు, పోలంరెడ్డి కోటేశ్వర రెడ్డి, కాపా శ్రీనివాసులు, మండల నాయకులు తెలుగుదేశం అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



**విలేకరులు కావలెను**

నేటి దినపత్రిక సూర్యలో తిరుపతి జిల్లాలోని
కింది మండలాల్లో పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.

చంద్రగిరి నియోజకవర్గం :
1.చంద్రగిరి, 2.పాకాల, 3.చిన్న గొట్టికల్లు,
4.ఎర్రవారి పాలెం

వెంకటగిరి నియోజకవర్గం :
1. బాలాయపల్లి

సత్యవేడు నియోజకవర్గం :
1.సత్యవేడు, 2. బి.ఎన్.కండ్రిగ, 3. నాగలాపురం,
4. పిచ్చాటూరు, 5. నారాయణవనం

కె.సురేష్‌బాబు
(బ్రాంచ్ మేనేజర్)
ఫోన్ నెంబర్: 9346318232

ఎన్.లక్ష్మినారాయణ
(రీజనల్ మేనేజర్)
ఫోన్ నెంబర్: 6301107116

## జే సి ఆదేశాలతో ఒక్కరోజులో దారి సమస్య పరిష్కారం

**- ఆనందం వ్యక్తం చేసిన గిరిజనులు**

**చిత్తూరు కలెక్టరేట్, మేజర్ న్యూస్:** చిత్తూరు జాయింట్ కలెక్టర్ విద్యాధరి ఆదేశాలతో ఒక్క రోజులో దారి సమస్య పరిష్కారం కావడం జరిగింది. తవణం పల్లి మండలం, మల్లంకుంట పంచాయతీ, రామనాధ్ పురం ఎస్ టి కాలని వాసులు సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో జెసి విద్యాధరికి అర్జి ఇచ్చారు. మంగళవారం దారి సమస్య పరిష్కారం కావటంతో యానాది కాలనీ ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు. ఈ నెల సోమవారం 21 న చిత్తూరు జిల్లా కలెక్టరేట్ నందు నిర్వహించిన ప్రజా సమస్యల పరిస్కార వేదికలో తవణం పల్లి మండలం, మల్లంకుంట పంచాయతీ, రామనాధ్ పురం ఎస్ టి కాలని వాసులు తమ గ్రామం నుండి అడవి కి వెళ్లే దారిని ఒక వ్యక్తి అక్రమించు కొని ఇబ్బందులు పెట్టడం జరుగుతుందని సోమవారం జిల్లా కలెక్టరేట్ నందు నిర్వహించిన ప్రజా సమస్య పరిస్కర వేదికలో దారి సమస్యకు సంబంధించి జిల్లా జాయింట్ కలెక్టర్ జి.విద్యాధరికి అర్జీని అందజేసి వారి సమస్యను జేసీకి విన్నవించుకోగా జెసి వారి సమస్యను విని వెంటనే తవణం పల్లి మండల తహాశీల్దార్ కు ఫోన్ ద్వారా గిరిజన కాలనీ దారి సమస్య కు సంబంధించి వెంటనే పరిశీలించి పరిష్కారం చేయాలని తహాశీల్దార్‌ని ఆదేశించడంతో మంగళవారం ఉదయం తహాశీల్దార్ తన సిబ్బందితో రామనాధ్ పురం ఎస్టి కాలనీకి చేరుకొని దారి సమస్యను పరిశీలించి సంబందిత వ్యక్తితో మాట్లాడి దారి సమస్య పరిష్కరించడంతో గిరిజన కాలనీ ప్రజలు తన ఆనందాన్ని వ్యక్తపరిచి జాయింట్ కలెక్టర్ విద్యా దరికి శంఖరయ్య, బాలకృష్ణ, బాలాజీ, యం.బుజ్జి, ఎస్.విజయ, ఎస్.సంధ్యలు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపాెఱ.ం



## వాంపల్లి కేదారేశ్వర స్వామి కుంభాభిషేకంలో ఎమ్మెల్యే బొజ్జల

**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్ :** శ్రీకాళహస్తి మండలం వాంపల్లి గ్రామంలో శ్రీశ్రీశ్రీ బాలత్రిపుర సుందరి దేవి సమేత కేదారేశ్వర స్వామి కుంబాభిషేక కార్యక్రమనికి వాంపల్లి గ్రామస్తులు ఆహ్వానం మేరకు శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి హాజరై కుంభాభిషేక%శీ% కార్యక్రమంలో పాల్గొన్నారు. గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు.

కార్యకర్తలు పాల్గొన్నారు. ఫోటో రైట్ అప్ కుంభాభిషేకంలో శ్రీకాళహస్తి ఎమ్మెల్యే



## రైతులకు డ్రిప్పు స్ప్రింగ్ రాయితీతో పరికరాలు

**కార్వేటి నగరం, మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం రైతులకు డ్రిప్పు, స్ప్రింక్లర్లు, రాయితీతో పరికరాల అందించడం జరుగుతుందని వ్యవసాయ శాఖ అధికారిని హేమలత తెలిపారు. కార్వేటినగరం మండలం మునిరెడ్డికండ్రిగ మరియు కేశవకుప్పం గ్రామాలందు పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది, ఈ సందర్భంగా మాట్లాడుతూ డ్రిప్, స్ప్రింక్లర్ రాయితీ, పట్టు పరిశ్రమ శాఖ రాయితీ తదితర విషయాలు చర్చించడం జరిగింది, సేంద్రియ వ్యవసాయంలో సూర్యమండలం నమూనా, ఏ టీ ఎం మోడల్ లో కూరగాయలు పండించడం ద్వారా అధిక లాభాలు పొందవచ్చని తెలపడం జరిగింది, ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారిని హేమలత జడ్ పీ ఎన్ ఫ్ శాఖ తరుపున సురేష్, వెటర్నరీ అసిస్టెంట్ చక్రవర్తి, గ్రామాల రైతులు, ఏ ఈ ఓ హేమాద్రి పాల్గొన్నారు.



### డీఎస్సీ విద్యార్థులకు ఉచిత శిక్షణ

**గూడూరు, మేజర్ న్యూస్:** కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన సూపర్ సిక్స్ లో భాగంగా మెగా డీఎస్సీని ప్రకటించారు. దీనిలో భాగంగా సాంఘిక,గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో టెట్ పరీక్ష లో ఉత్తీర్ణత సాధించిన ఎస్సీ, ఎస్టీల విద్యార్థులకు ప్రభుత్వం ఉచితంగా డీఎస్సీ కి శిక్షణ అందిస్తుంది. ఈ శిక్షణకు దరఖాస్తు చేసుకోవడానికి గడువును ఈ నెల 25 తేదీ వరకు ప్రభుత్వం పొడిగించినట్లు పొడిగించినట్లు గూడూరు డివిజన్ సహాయ సాంఘిక సంక్షేమ అధికారి వి మనోజ్ ఓ ప్రకటనలో తెలిపారు. సాంఘిక, గిరిజన సంక్షేమ శాఖలు సంయుక్తంగా 50 - 50 పద్ధతిలో ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు రెసిడెన్షియల్ విధానంలో ఉచిత డీఎస్సీ శిక్షణ . ఇవ్వనున్నట్లు చెప్పారు. ఆసక్తి ఉన్నవారు ఈ నెల 25 తేదీలోపు జ్ఞానభూమి పోర్టల్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు.



## మృతదేహానికి నివాళులర్పించిన మాజీ మంత్రి

**కార్వేటి నగరం, మేజర్ న్యూస్:**

కార్వేటినగరం మేజర్ పంచాయితీ పాత సంత వీధిలో కాకుండా ఈచంబాడి. లక్ష్మణ్ పార్థివ దేహానికి నివాళులర్పించిన మాజీ డిప్యూటీ సీఎం నారాయణస్వామి, నియోజకవర్గ ఇన్చార్జి కృపా లక్ష్మి, ఎంపీపీ లతా బాలాజీ సర్పంచ్ ధనంజయ వర్మ మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.



## బాలాయ పల్లి మండల తహాశీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మిక తనిఖీని కలెక్టర్

**తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్:** బాలాయ పల్లి తాసిల్దార్ కార్యాలయానికి వచ్చే ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని, రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) అర్జీలను అర్థవంతంగా నాణ్యతగా నిర్దేశిత గడువులోపు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్ పేర్కొన్నారు. బుధవారం మధ్యాహ్నం బాలాయపల్లి మండల తాసిల్దార్ కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేసి సదరు కార్యాలయంలో పలు విభాగాలను తనిఖీ చేశారు. ఈ నేపథ్యంలో రికార్డులను భద్రపరిచే గదిని పరిశీలించి వర్షాలకు రికార్డులు తడవకుండా మరమ్మత్తులు చేపట్టి రికార్డుల భద్రతకు చర్యలు చేపట్టాలని డీటీ శిరీషను ఆదేశించారు. అనంతరం సిబ్బందితో సమావేశం నిర్వహించి కలెక్టర్ మాట్లాడుతూ కార్యాలయానికి వచ్చే ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఎప్పటికప్పుడు అందే ఫిర్యాదులను సకాలంలో నాణ్యతగా పరిష్కరించాలని, రెవెన్యూ సంబంధిత అర్జీలను నిబంధనల మేరకు ఎప్పటికప్పుడు బాధ్యతగా చర్యలు తీసుకుని పరిష్కరించాలని సూచించారు. భూముల మ్యుటేషన్ నిబంధనల మేరకు చేపట్టాలని తెలిపారు. అలాగే తాసిల్దార్ భవనం పెచ్చులూడి శిథిలావస్థలో ఉండడాన్ని గమనించిన కలెక్టర్ వేరొక భవనంలోకి మారాలని తెలిపారు. అలాగే ఫ్రీ హోల్డ్ చేసిన భూములకు సంబంధించి ఏవైనా పొరపాట్లు దొర్లి ఉంటే సవరించి నివేదికలు పంపాలని ఆదేశించారు. మండల తాసిల్దార్ పీజీఆర్ఎస్ ఫిర్యాదుల నిమిత్తం హస్తకావేరి గ్రామం నందు ఉన్నారని తెలుసుకున్న కలెక్టర్ సదరు గ్రామానికి చేరుకుని అర్జీదారులతో సుదీర్ఘంగా మాట్లాడి వివరాలు తెలుసుకుని పరిష్కరించారు. ఈ కార్యక్రమంలో బాలాయపల్లి తాసిల్దార్ శ్రీనివాసులు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.



## మహిళలకు అప్పేరల్ డిజైనింగ్ పై శిక్షణ ప్రారంభం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** శ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యాలయం, మహిళా అధ్యయన కేంద్రం, లైవ్లీహుడ్ బిజినెస్ ఇన్ క్యుబేటర్, రాస్ జన శిక్షణ సంస్థాన్ సంయుక్తంగా మూడు నెలల అప్పేరల్ డిజైనింగ్ పై శిక్షణా కార్యక్రమాన్ని బుధవారం పెరుమాళ్ళ పల్లె పంచాయతీ కొప్పురి వాండ్ల పల్లె గ్రామ మహిళలకు ప్రారంభించారు. ఆర్గనైజర్, మహిళా అధ్యయన కేంద్ర అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్.కె.హైమావతి మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో ఎంతో డిమాండ్ ఉన్న అప్పేరల్ డిజైనింగ్ పై మహిళలు ఎంతో ఆసక్తిగా ఉన్నారన్నారు. వారికి శిక్షణ ఇవ్వడం ద్వారా నైపుణ్యాలను పెంచుకొని స్వయం ఉపాధి పొంది ఇతరులకు ఉపాధి ఇచ్చే స్థాయికి ఎదిగి ఆర్థిక స్వావలంబన సాధించగలరని తెలిపారు. రాస్ జెఎస్ఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ డాక్టర్ మోహన్ మాట్లాడుతూ పెరుగుతున్న కుటుంబ ఖర్చులను దృష్టిలో పెట్టుకుని మహిళలు నైపుణ్యాలను పెంచుకొని ఆర్థిక అభివృద్ధి దిశగా పయనించవలసిన అవసరం ఎంతో ఉందన్నారు. ప్రాజెక్ట్ ఆఫీసర్ సుధాకర్ మాట్లాడుతూ ఇంటి వద్ద సమయం వృధా చేయకుండా ప్రతి ఒక్క మహిళ తమ నైపుణ్యాలను పెంపొందించుకొని స్వయం ఉపాధి అవకాశాలను మెరుగుపరుచుకొని కుటుంబానికి చేయూతగా ఉండడం ఎంతో అవసరమని తెలిపారు. అనంతరం మహిళలకు శిక్షణకు కావలసిన పరికరాల కిట్లను డాక్టర్ కే హైమావతి అందజేసి ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మహిళా అధ్యయన కేంద్ర సిబ్బంది డాక్టర్.ఎం.ఇంద్రాణి డాక్టర్. ఎం.సుచరిత, సంఘ మిత్ర ఎన్.సునీత, మహిళలు పాల్గొన్నారు.



## ఘనంగా ముగిసిన జాతీయ సదస్సు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం జ్యోతిషా వాస్తు విభాగం ద్వారా మూడు రోజులపాటు జరిగిన పంచాంగ నిర్మాణ జాతీయ సదస్సు బుధవారం చెలికాని అన్నారావు సభాభవనంలో ఘనంగా ముగిసింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విద్యా విభూషణ, జ్యోతిర్రత్న, వాస్తు విద్యా వాచస్పతి, అభినవ వరాహమిహర బ్రహ్మశ్రీ రాణి నరసింహమూర్తి విచ్చేసి నూతన శాస్త్రీయ పరిశోధనలతో నూతన పంచాంగ నిర్మాణం ఆవశ్యకతను తెలియజేశారు. సదస్సుకు విచ్చేసిన జ్యోతిష్య విధ్వంసులు, పంచాంగ కర్తలు పరిశోధనలు చేసి అందరికీ చక్కటి దిశానిర్దేశం చేయాలన్నారు. అనంతరం జ్యోతిశాస్త్ర విభాగ వరిష్టాచార్యులు ప్రొ.రాధాకాంత ఠాకూర్ మాట్లాడుతూ పంచాంగ నిర్మాణంపై మూడు రోజులు పాటు జాతీయ సదస్సు నిర్వహించడం శుభ పరిణామం తెలిపారు. అలాగే విశ్వవిద్యాలయ వైస్-చాన్సలర్ ప్రొ.జి.యస్.ఆర్ కృష్ణమూర్తి మాట్లాడుతూ విశ్వవిద్యాలయం ద్వారా సామాజికంగా ఉపయోగపడే పంచాంగాన్ని జ్యోతిశాస్త్ర విద్వాంసులు పంచాంగ కర్తలు చర్చించి, జ్యోతిష్య విద్వాంసులచే గోష్ఠి నిర్వహించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అకడమిక్ డీన్ ప్రొ.రజనీకాంత్ శుక్ల, డీన్ ప్రొ.కృష్ణేశ్వర ఝా, కో-ఆర్డినేటర్స్ డా.చిత్తరంజన్ నాయక్, డా.కృష్ణ కుమార్ భార్గవ్, బాలాక్రామ్ సారస్వత్, డా.ధర్మదాసన్ విభిన్న విభాగాల అధ్యాపకులు, విద్యార్థులు, రీసెర్చ్ స్కాలర్స్ పాల్గొన్నారు.



## దళిత సంఘ మిత్రలపై అధికార వేధింపులు మానాలి - సీఐటీయూ

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** కూటమి ప్రభుత్వంలో చిరుద్యోగులపై రాజకీయ వేధింపులు పెచ్చుమీరాయని సీఐటీయూ నాయకులు విమర్శించారు. పలువురు దళిత సంఘ మిత్రలు పొట్టగొట్టారని మండిపడ్డారు. తొట్టంబేడు వెలుగు కార్యాలయం వద్ద సంఘ మిత్రలపై జరుగుతున్న రాజకీయ వేధింపులకు వ్యతిరేకంగా బుధవారం సిఐటియూ నాయకులు నిరసన తెలిపారు. పలుచోట్ల గ్రామసభ తీర్మానం లేకుండానే పలువురు దళిత మహిళా సంఘమిత్రలను తొలగించడం చట్ట విరుద్ధమని అగ్రహం వ్యక్తం చేశారు. వెలుగు అధికారులు కూడా కూటమి నేతలకు సహకారమందిస్తుండడంతో రాజకీయ వేధింపులు తారాస్థాయికి చేరుకుంటున్నాయని ఆవేద వ్యక్తం చేశారు. ఇకనైనా అధికారుల్లో మార్పు రాకుంటే న్యాయ స్థానాలు వద్ద సమాధానం చెప్పుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. నాయకులు గంధం మణి, వెంకటేష్, పలువురు సంఘ మిత్రులు పాల్గొన్నారు.



## పోలీసుల అదుపులో లాటరీ టికెట్లు విక్రేత

**పుంగనూరు, మేజర్‌న్యూస్:** పట్టణంలోని నగరి వద్ద లాటరీ టికెట్లు విక్రయిస్తున్న మురళిని బుధవారంపోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అతని వద్ద నుంచి 54 లాటరీ టికెట్లు, రూ.5,500 స్వాధీనం చేసుకున్నట్లు సీఐ శ్రీని వాసులు తెలిపారు. అతనికి ఎవరు లాటరీ టికెట్లు పంపిణీ చేశారన్న వివరాలపై కేసు దర్యాప్తు చేస్తున్నామన్నారు.

## సభ్యత్వ నమోదును విజయవంతం చేయాలి

**పలమనేరు, మేజర్‌న్యూస్:** పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నాయకులందరు తమ బాధ్యతగా భావించి నియోజక ర్గంలో విజయవంతం చేయాలని పలమనేరు శాసన సభ్యులు ఎన్. అమరనాథ రెడ్డి పిలుపునిచ్చారు. పలమనేరు నియోజకవర్గ టీడీపీ కార్యక్రమంలో బుధవారం పార్టీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు,



క్లస్టర్, యూనిట్ ఇంచార్జిలకు సభ్యత్వ నమోదుపై శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరై ఆయన మాట్లాడుతూ ఎన్టీఆర్ పార్టీ స్థాపించిన నాటి నుంచి నేటి వరకు కొనసాగుతున్న సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నాయకులు కార్యకర్తలే దిగ్విజయంగా పూర్తి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో బాలాజీ కో-ఆపరేటివ్ సూపర్ బజార్ అధ్యక్షులు ఆర్.వి.బాలాజీ, పార్టీ అధ్యక్షులు కిషోర్ గౌడ, రంగనాథ్, సోమశేఖర్ గౌడ్, నాగరాజు రెడ్డి, ఆర్ బి సి కుట్టి, ఆనంద, సీనియర్ నాయకులు విజయ భాస్కర్ రెడ్డి, సుధాకర్ రెడ్డి,మురహరి రెడ్డి,రాంబాబు, శ్రీరాములు, పట్టణ నాయకులు గిరి, ఖాజా, నాగరాజు, మదన్, చాంద్ బాషా తదితరులు పాల్గొన్నారు.

## బాలికలు ఉన్నత పాఠశాలలో శుభ దిన్ భోజన కార్యక్రమం

**పలమనేరు, మేజర్‌న్యూస్:** జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో బుధవారం



మధ్యాహ్నం మండలవిద్యాశాఖ అధికారిణి పి.లీలరాణి ఆధ్వర్యంలో శుబ్‌దిన్ భోజన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఎంఈఓ మాట్లాడుతూ పాఠశాలలో భౌతికశాస్త్ర ఉపాధ్యాయురాలగా పనిచేస్తున్న ఎం.పుష్పావతి తన దాతృత్వంతో విద్యార్థు లకు ప్రత్యేక వంటకాలతో విందు భోజనాలు ఏర్పాటు చేసినందుకు మండల విద్యాశాఖ తరుపున అభినందిస్తున్నామని తెలిపారు. విద్యార్థులు ఎంతో ఆనందంగా విందు భోజనాన్ని ఆరగించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్మాస్టర్ పి.లతా, ఉపాధ్యాయులు బృందం పాల్గొన్నారు.

## అధికారులకు నిర్లక్ష్య ధోరణి తగదు : ఎమ్మెల్యే

**పలమనేరు, మేజర్‌న్యూస్:** అభివృద్ధి పనుల విషయంలో అధికారుల అలసత్వం పలమనేరు ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి అసహనం వ్యక్తం చేశారు. పలమనేరు పట్టణం లోని తన కార్యాలయంలో నియోజక వర్గంలోని అన్ని మండలాల ఎంపీడివోలు, ఆర్డబ్ల్యూఎస్, పీఆర్ అధికారులతో ఆయన బుధవారం



సమీక్ష నిర్వహించారు. గ్రామాలలో తాగునీరు మరుగుదొడ్లు రహదారులు పైప్‌లైన్ పనులు తదితర అంశాలపై ఆయన మండలాల వారీగా వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం నుంచి సహకారం అందిస్తున్నప్పటికి పలువురు అధికారులు అభివృద్ధి పనుల విషయంలో అలసత్వం ప్రదర్శిస్తుండడంపై ఆయన మండిపడ్డారు. ముఖ్యంగా ఆర్డబ్ల్యూఎస్ అధికారులు పనులలో జాప్యం చేయొద్దని ఆయన హెచ్చరించారు. గ్రామాలలో సీసీ రోడ్డు పనులు త్వరగా పూర్తయ్యేలా చూడాలన్నారు. గ్రామాలలో ఏదేని దీర్ఘకాలంగా నెలకొన్న సమస్యలు ఉంటే తెలియజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవోలు బాలాజీ, ఖాదర్ బాషా, సురేష్, రాజేంద్ర బాలాజీ, ఆర్.డబ్ల్యూ.ఎస్. డి.ఈ స్టాలిన్, పీర్ డిఈ మహేష్, ఏఈలు పాల్గొన్నారు.

## ఆకస్మిక తనిఖీలు నిర్వహించిన మధు బాబు

**పుంగనూరు, మేజర్‌న్యూస్:** పట్టణంలో బుధవారం ఉదయం నుండి లేబర్‌ఆఫీసర్ మధుబాబు విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. బజారు వీధి, తూర్పు మగసాల వీధి,బంగారు దుకాణాల లో తనిఖీలు నిర్వహించారు . 18 సంవత్సరాలు లోపు పిల్లలను ఎవరైనా పనిలో పెట్టుకుంటే కఠినమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. అదేవిధంగా షాపు లైసెన్స్‌ను రద్దు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో లేబర్ ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులు చదువుతో పాటు సంప్రదాయాన్ని ఆదరించాలి

**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** విద్యార్థులు చదువుతో పాటు సాంప్రదాయాన్ని ఆదరించాలని ప్రధానోపాధ్యాయుల, యస్టీయు నాయకులు నాగేశ్వరరావు అన్నారు. మండలంలోని కమ్మపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు తిరుపతి మహతీ ఆడిటోరియంలో భారతీయ కళాఉత్సవంలో వివిధ పోటీల్లో పాల్గొని ప్రతిభచాటి ప్రశంసాపత్రాలు, పథకాలు అందుకున్నారు. ఉత్తమంగా రాణించిన విద్యార్థులను పాఠశాలలో బుధవారం అభినందించారు. ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులు మన సంప్రదాయాలను ఆచరించి భవిష్యత్తు తరాలవారికి అందించాలన్నారు. క్రమశిక్షణ కలిగి విద్యతో పాటు కో కరిక్యులర్ విషయాలలో కూడాప్రతిభ చాటాలన్నారు. ఉత్తమ ప్రతిభను చాటిన విద్యార్థులను పాఠశాల ఉపాధ్యాయులు



ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో తెలుగు ఉపాధ్యాయురాలు జయశ్రీ, జీవశాస్త్ర ఉపాధ్యాయురాలు కామేశ్వరి, హిందీ పండితులు, శివ కేశవులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ యాజమాన్యానికి, కార్మికులకు న్యాయం చేసే దిశగా కార్మిక శాఖ ఉంటుంది

### జాయింట్ కమిషనర్ బాల నాయక్ స్పష్టీకరణ



**తిరుపతి ప్రెస్‌క్లబ్, మేజర్‌న్యూస్:** కార్మిక చట్టాలను గౌరవించి విద్యుత్ యాజమాన్యానికి అలాగే కార్మికులకు న్యాయం చేసే దిశగా కార్మికశాఖ ఎప్పుడు అండదండగా ఉంటుందని జాయింట్ కమిషనర్ ఆఫ్ లేబర్ (కర్నూలు జోన్) బాల నాయక్ స్పష్టం చేశారు. బుధవారం రేణిగుంటలోని సబ్ స్టేషన్ నందు ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ (ఏపిఈసిఏ జి-3045) ఆధ్వర్యంలో ఆయుధపూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆయన పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వర్క్ ఇస్ వర్షిప్ అనే రీతిన అత్యంత ప్రమాదకర పరిస్థితిలో పనిచేస్తున్న విద్యుత్ కార్మికులు ప్రమాదాలకు గురవుతున్నారని, ఈ విషయంపై ఎప్పటికప్పుడు విద్యుత్ కార్మికుల ప్రమాదాలపైన సిఎండి అలాగే జిల్లా కలెక్టర్‌ల దృష్టికి తీసుకెళ్లి పరిహారం అందేలా లేబర్ డిపార్ట్మెంట్ చూసుకుంటూందని తెలియజేశారు. జాయింట్ కమిషనర్ ఆఫ్ లేబర్ బాల నాయక్‌కు కాంట్రాక్ట్ విద్యుత్ ఉద్యోగులు ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమంలో విద్యుత్ శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, అసిస్టెంట్ ఇంజనీర్ లతోపాటు ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ నాయకులు మరియు కార్మికులు పాల్గొన్నారు.



## పొలం పిలుస్తుంది కార్యక్రమం

**పలమనేరు, మేజర్‌న్యూస్:** పలమనేరు రైతుసేవా కేంద్రంలో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా ఉద్యాన అధికారి మధుసూదన్ రెడ్డి, ఏపీ ఎమ్ఐ పి పి డి బాలసుబ్రమణ్యం, ఏడిఏ, విజయ శంకర్ రెడ్డి, డిఆర్‌సి నాగపద్మిని, ఏడిఏ అన్నపూర్ణాదేవి హాజరైనారు. డిహెచ్ఓ జిల్లా ఉద్యానాధికారి మధుసూదన్ రెడ్డిమాట్లాడుతూ మామిడి అత్యధికంగా సాగు చేయడం వలన గిట్టుబాటు ధరతగ్గే అవకాశం ఉన్నది. అందుకు ప్రత్యామ్నాయ పంటలుగా రైతులు ఇతర లాభదాయకమైన పంటలను సీతాఫలం, జామ,జీడి మామిడి, ఉసరి, నేరేడు,అవకాడో, డ్రాగన్ ఫ్రూట్,చింత, మొదలగు పంటలు సాగు చేసుకోవాలని వీటికి ప్రభుత్వం తరఫున ఒక హెక్టారుకు 18వేలు నుండి 25 వేలు వరకు సబ్సిడీ ఉందని తెలియజేశారు. కాకర, బీర లాంటి తీగ జాతి కూరగాయలు సాగు చేసే రైతులకు శాశ్వత పందిర్ల ఏర్పాటుకు ఎకరాకు లక్ష రూపాయలు వరకు రాయితీ ఉందని తెలియజేశారు. అనంతరం పిడి బాలసుబ్రమణ్యం మాట్లాడుతూ చిన్న సన్న కారు రైతులకు 5 ఎకరాలలోపు 90శాతం పెద్ద రైతులకు 70 శాతం రాయితీపై డ్రిప్ పరికరాలు ప్రస్తుతం అందుబాటులో ఉందన్నారు. స్ప్రింక్లర్ కూడా 45 శాతం నుండి 55శాతం వరకు రాయితీపై అందుబాటులో ఉందన్నారు. రైతు సేవా కేంద్రం ద్వారా నమోదు చేసుకున్న రైతులు వారి రైతు వాటా చెల్లించినట్లయితే వెంటనే పరికరాలు డెలివరీ చేయడం జరుగుతుందని తెలిపారు. అనంతరం ఏడిఏ నాగపద్మిని మాట్లాడుతూ పంట పొలంలో అడవి పందుల యాజమాన్య పద్ధతులు గురించి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ కుమార్ నాయుడు, ఏఓ సంధ్య, రైతులు పాల్గొన్నారు.

## అధికార పార్టీని పంచాయతీ కార్మికులు కాకా పడుతున్నారట

**రేణిగుంట, మేజర్‌న్యూస్:** రేణిగుంట గ్రామపంచాయతీ కార్మికులు అధికార పార్టీ నాయకులు దగ్గర మెప్పు పొందేందుకు తెగ తాహత పడుతున్నారంటూ పంచాయతీ కార్యాలయంలో ఓవర్గం ఆరోపణలు గుప్పిస్తుంది. వివరాల్లోకెళ్తే ప్రతి ఏటా నిర్వహించే పంచాయతీ కార్యాలయ సిబ్బంది ఆయుధాలు పూజ కార్యక్రమానికి ఏర్పాటుచేసిన ఫ్లెక్సీ బ్యానర్‌లో గ్రామపంచాయతీ సర్పంచ్ ఫోటో లేకుండా బ్యానర్ ఏర్పాటు చేయడమే ఇందుకు నిదర్శనమని ఓ వర్గం ఆరోపిస్తున్నారు. ఎన్నికల తర్వాత జరిగిన సైకిల్ పార్టీ విజయంతో ఆ నాయకులు అండదండల కోసం మెప్పుకోసం ఇలా పంచాయతీ సర్పంచ్‌ని వార్డు సభ్యులను కించపరిచే విధంగా పంచాయతీ కార్యాలయం ఎదురుగా ఏర్పాటుచేసిన బ్యానర్ ఇందుకు ఉదాహరణ అని పంచాయతీ కార్మికులు, ఓ వర్గం ఆరోపిస్తున్నారు. ఈ బ్యానర్ చూసిన కొందరు పంచాయితీ వార్డు సభ్యులు అయితే పంచాయతీ ప్రథమ పౌరుడికి గౌరవం లేదు ఈ పంచాయతీ పాలక మండలి సభ్యులకు మాకేం గౌరవం ఉంటుందని అసహనం వ్యక్తం చేస్తున్నారు.




## నారాయణాద్రిలో అరుదైన ఎంఐసీఎస్ సర్జరీ

### అడ్వాన్స్ సర్జరీలకు అవసరమైన అందుబాటులో వైద్య బృందం మీడియా సమావేశంలో వైద్యులు వెల్లడి

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఆస్టర్ నారాయణాద్రి హాస్పిటల్లో అరుదైన మినిమల్లీ ఇన్వాసివ్ కార్డియాక్ (ఎంఐసీఎస్) సర్జరీ విజయవంతంగా నిర్వహించినట్లు సీటీవీఎస్ శస్త్ర చికిత్స నిపుణుడు డాక్టర్ పి.త్రిలోక్ తెలిపారు. బుదవారం అస్టర్ నారాయణాద్రి హాస్పిటల్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో అరుదైన ఎంఐసీఎస్ సర్జరీ వివరాలు ఆయన తెలియజేశారు. ఆరోగ్య సమస్యతో తమ ఆసుపత్రికి వచ్చిన తిరుపతికి చెందిన రమణయ్య ఆధునిక పద్ధతిలో



ఎలాంటి కోతలు లేకుండా ఆధునిక వైద్య టెక్నాలజీ ద్వారా సర్జరీని విజయవంతంగా చేయడం జరిగిందన్నారు. ఎంఐసీఎస్ పద్ధతి ద్వారా శస్త్రచికిత్సకు ఎలాంటి భయం ఉండదని, అంతేకాక పేషెంట్ త్వరగా కోలుకునే అవకాశం ఉందన్నారు. ఇలాంటి సర్జరీలు తిరుపతి పరిసర ప్రాంతాలలో మునుపెన్నడు జరగలేదని, ప్రస్తుతం ఆస్టర్ నారాయణాద్రి హాస్పిటల్లో చేస్తున్నందుకు గర్వకంగా ఉందన్నారు. హాస్పిటల్ డైరెక్టర్ డాక్టర్ వి.సునందకుమార్ రెడ్డి మాట్లాడుతూ ఇలాంటి అడ్వాన్స్ సర్జరీలు చేయడానికి అవసరమైన వైద్య బృందం తమ హాస్పిటల్లో అందదుబాటులో ఉండడం తిరుపతి పరసర ప్రాంతాల ప్రజలకు ఉపయోకరమని తెలిపారు. ఇలాంటి అడ్వాన్స్ సర్జరీల కోసం చెన్నై, బెంగళూరు వెళ్లనవరసం లేదని, ప్రస్తుతం తమ హాస్పిటల్లో ప్రత్యేక వైద్య బృందంతో ఇలాంటి అరుదైన సేవలు అందించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఆస్టర్ నారాయణాద్రి హాస్పిటల్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ డాక్టర్ శ్రీధర ముని, మరో డైరెక్టర్ డాక్టర్ ఎస్వీ.ప్రసాద్, డాక్టర్ శ్రీకాంత్, అనస్థీషియాలజిస్ట్ డాక్టర్ పి.ప్రతిమ పాల్గొన్నారు.

